# నేటి నిజం

తెలుగు దినపత్రిక

website:www.netinijam.com E-mail : netinijam93@gmail.com

హైదరాబాద్ మంగళవారం 18-2-2020 RNI No.52865/93·Postal No\.H/SD/258/2018-20 ఎడిటర్: బైస దేవదాస్: సెల్:9000065433 సంపుటి :26 సంచిక: 174 పేజీలు: 4 వెల: రూ.1/-




## తల్లిని కన్న తనయుడికి జన్మదిన శుభాకాంక్షలు : కేటీఆర్

హైదరాబాద్, ఫిబ్రవరి 17: ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావుకు టీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ ట్వీట్ చేశారు. 'నాకు తెలిసిన బహుముఖ ప్రజ్ఞశాలి, ధైర్యవంతుడు, దయగలవాడు, ప్రజాకర్షణ కలిగిన క్రియాశీల వ్యక్తి, నేను నాన్న అని గర్వంగా పిలిచే వ్యక్తి.. మీరు దీర్ఘకాలం జీవించాలని, మీ ముందుచూపుతో, నిబద్ధతతో మా లో ఇలాగే స్ఫూర్తిని నింపాలని కోరుకుంటున్నాను. తల్లిని కన్న తనయుడికి జన్మదిన శుభాకాంక్షలు' అని కేటీఆర్ ట్వీట్‌లో పేర్కొన్నారు.

# ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు

**– వాడవాడల కేక్‌కట్ చేసి సంబరాలు చేసుకున్న తెరాస శ్రేణులు**

**– ఆలయాల్లో మంత్రుల ప్రత్యేక పూజలు**

**శుభాకాంక్షలు తెలిపిన రాష్ట్రపతి, ప్రధాని, గౌవర్నర్ తదితరులు**

హైదరాబాద్,ఫిబ్రవరి17(ఆర్ఎన్ఎ): తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలను రాష్ట్రవ్యాప్తంగా తెరాస నేతలు, కార్యకర్తలు, అభిమానులు ఘనంగా నిర్వహించారు. రాష్ట్రవ్యాప్తంగా వాడవాడలా కేక్‌లు కట్‌చేసి అపరభగీరథుడు కేసీఆర్ అంటూ తెరాస శ్రేణులు సంబురాలు చేసుకున్నారు. పలు ప్రాంతాల్లో రక్తదాన, వైద్య శిబిరాలతో పాటు ఇతర కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. పార్టీ కార్యాలయాల్లోనూ కేక్ కట్‌చేసి సంబరాలు జరుపుకొంటున్నారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావుకు జన్మదిన శుభాకాంక్షలు వెలువెత్తాయి. సీఎం కేసీఆర్‌కు ప్రధాని నరేంద్ర మోదీ జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ ట్వీట్ చేశారు. కేసీఆర్ ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రార్థిస్తున్నా నని మోదీ పేర్కొన్నారు.

రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు జన్మదినం సందర్భంగా రాష్ట్రపతి రామ్‌నాథ్ కొవింద్‌కేసీఆర్‌కు శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా రాష్ట్ర గవర్నర్ తమిళసై కేసీఆర్ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా అసెంబ్లీ స్పీకర్ పోచారం శ్రీనివాసరెడ్డి, మంత్రులు, తదితరులు కేసీఆర్ శుభాకాంక్షలు తెలిపారు. మేఘాలయ సీఎం సంగ్మా ట్విట్టర్ ద్వారా కేసీఆర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. దేవుడి ఆశీర్వాదాలు కేసీఆర్‌కు ఉండాలని కోరుకుంటూ సంగ్మా ట్వీట్ చేశారు. ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావుకు టీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ ట్వీట్ చేశారు. 'నాకు తెలిసిన బహుముఖ ప్రజ్ఞశాలి, ధైర్యవంతుడు, దయగలవాడు, ప్రజాకర్షణ కలిగిన క్రియాశీల వ్యక్తి, నేను నాన్న అని గర్వంగా పిలిచే వ్యక్తి.. మీరు దీర్ఘకాలం జీవించాలని, మీ ముందు చూపుతో, నిబద్ధతతో మాలో ఇలాగే స్ఫూర్తిని నింపాలని కోరుకుంటున్నాను. తల్లిని కన్న తనయుడికి జన్మదిన శుభా ఒక్షలు' అని కేటీఆర్ ట్వీట్‌లో పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ సీఎం జగన్, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ..తెలంగాణ సీఎం కేసీఆర్ కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. చిరకాలం ప్రజాసేవలో కొనసాగేలా కేసీఆర్‌కు భగవంతుని ఆశీస్సులు ఎప్పుడూ ఉండాలని కోరుకుంటున్నట్టు తెలిపారు. జగన్మోహన్ రెడ్డి జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ ట్వీట్ చేశారు. కేసీఆర్‌కు దేవుని ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని, చిరకాలం ఆయురారోగ్యాలతో, ప్రజాసేవలో కొనసాగాలని జగన్ ఆకాంక్షించారు. వైసీపీ నాయకుడు విజయసాయిరెడ్డి కూడా సీఎం కేసీఆర్ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కెసిఆర్‌కు ఆర్థిక శాఖ మంత్రి హరీష్ రావు జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ ట్వీట్ చేశారు. తెలంగాణ అభివృద్ధి కేసీఆర్ దక్షతకు నిదర్శనమన్నారు హరీష్‌రావు. ఈ నేలకు కేసీఆరే శ్రీరామరక్ష అని ఆయన పేర్కొన్నారు. మాజీమంత్రి, ఎమ్మెల్సీ కడియం శ్రీహరి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కొట్లాడి సాధించిన తెలంగాణను కోటి ఎకరాల మాగాణిగా మార్చుతున్న ముఖ్యమంత్రి కేసీఆర్ ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని మనసారా కోరుకుంటున్నట్లు తెలిపారు. అతి తక్కువ కాలంలో అతి వేగంగా అభివృద్ధి సాధించిన రాష్ట్రంగా, సంక్షేమంలో నెంబర్ వన్ రాష్ట్రంగా నిలిపిన అలుపెరుగని కృషివలుడు మన కేసీఆర్ అన్నారు. కష్టపడి సాధించుకున్న తెలంగాణను ఇష్టపడి అభివృద్ధి చేసుకోవాలని పదే, పదే చెప్పే సీఎం కేసీఆర్ ఇక్కడి మానవ వనరుల అభివృద్ధికోసం విద్యార ంగాన్ని సమూలంగా మార్చే మార్గదర్శనం చేస్తూ మమ్మల్ని ముందుకు నడిపిస్తున్నందుకు ఆయనకు ఎప్పటికి రుణపడి ఉంటామ న్నారు. సీఎం కేసీఆర్ ఆశించినట్లు తెలంగాణ విద్యారంగాన్ని దేశంలో అందరూ ప్రశంసించే విధంగా అత్యంత నాణ్యమైన విద్యగా, ఇక్కడ చదువుకున్న ప్రతి విద్యార్థి ప్రపంచంలో తలెత్తుకునే విధంగా తీర్చిదిద్ది ఆయనకు నిజమైన జన్మదిన కానుకగా అందిస్తామన్నారు. ఇంతటి స్ఫూర్తిని అందిస్తూ మార్గదర్శనం చేస్తూ మమ్మల్ని ముందుకు నడిపిస్తున్న మా మనసున్న మారాజు ముఖ్యమంత్రి కేసీఆర్ మరెన్నో జన్మదినాలు జరుపుకోవాలని కోరుకుంటూ, భగవంతుడు ఆయనకు పూర్తి ఆయురారోగ్యాలు అందించాలని ప్రార్థిస్తున్న ట్లు కడియం శ్రీహరి తెలిపారు. తెలంగాణ శాసన మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి ముఖ్యమంత్రి చంద్రశేఖర్ రావుకు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ ప్రజల కోసం మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ, కళ్యాణలక్ష్మి వంటి చారిత్రాత్మక పథకాలతో ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేసే సీఎం పది కాలాలు చల్లగా ఉండాలన్నారు. ఇంకా అనేక సంవత్సరాలు ప్రజాసేవ చేయాలని ఆయన ఆకాంక్షించారు. ముఖ్యమంత్రి కేసీఆర్ పుట్టిన రోజు పురస్కరించుకొని రాష్ట్ర విద్యుత్ శాఖా మంత్రి జగదీష్ రెడ్డి కేకు కట్ చేశారు. జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. వికారాబాద్ ఎమ్మెల్యే సంజీవరావు ముఖ్యమంత్రికి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా అనంతగిరి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. హైదరాబాద్ నగరంలోని జలవిహార్‌లో ఏర్పాటు చేసిన కేసీఆర్ జన్మదిన వేడుకల్లో తలసాని శ్రీనివాసయాదవ్ తదితరులు పాల్గొన్నారు. కేసీఆర్ పుట్టినరోజు సందర్భంగా ఏర్పాటు చేసిన కేక్‌ను కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. మంత్రులు తలసాని శ్రీనివాస్ యాదవ్, ఇంద్రకరణ్ రెడ్డిలు కేసీఆర్ ఆయురోగ్యాలతో ఉండాలని కోరుకుంటూ శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ అభివృద్ధికి అలుపెరగకుండా కృషి చేస్తున్న సీఎం కేసీఆర్ పుట్టిన రోజును తెరాస శ్రేణులు రాష్ట్ర పండుగగా జరుపుకున్నారు. రక్తదాన శిబిరాలు, అన్నదానాలు, దేవాలయాల్లో పూజలు, రోగులకు పండ్లు, వికలాంగులకు ట్రై సైకిళ్ల పంపిణీ చేపట్టారు. తెలంగాణ భవన్ లో టీఆర్ఎస్ కార్మిక విభాగం ఆధ్వర్యంలో సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలు నిర్వహించారు. భారీ కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. రక్తదాన శిబిరం నిర్వహించారు. కేసీఆర్ సేవాదళం ఆధ్వర్యంలో మధ్యాహ్నం సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలు నిర్వహించారు. కేసీఆర్ జన్మదిన వేడుకలను వివిధ దేశాల్లోని తెలంగాణ ఎన్‌ఆర్ఐలు ఘనంగా నిర్వహించారు. న్యూజిలాండ్‌లోని ఆక్లాండ్ పాపకురా గణెశిశ్ ఆలయంలో టీఆర్ఎస్ కేడర్ హోమం నిర్వహించింది. అటు ఎన్నారై టీఆర్ఎస్ సెల్ ఆధ్వర్యంలో బహ్రెయిన్, ఆస్ట్రేలియా దేశాల్లో కేక్ కట్ చేశారు. బహ్రెయిన్‌లోని సల్మానియా దవాఖానలో పలు వురు రక్తదానం చేశారు. బంజా రాహిల్స్‌లోని మంత్రుల నివాస ప్రాంగణంలో సీఎం కేసీఆర్ బర్త్‌డే వేడుకలు జరిగాయి. ఈ వేడుకల్లో నమస్తే తెలంగాణ ఎడిటర్ కట్టా శేఖర్ రెడ్డి, మంత్రి జగదీశ్ రెడ్డి తండ్రి చంద్రారెడ్డి, మంత్రి సతీమణి సునీత పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎడిటర్ కట్టా శేఖర్ రెడ్డి మొక్కలు నాటారు. కేసీఆర్ జన్మదిన వేడుకలు రాష్ట్ర వ్యాప్తంగా ఘనంగా జరుగుతున్నాయి. కేసీఆర్ బర్త్‌డే సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా మొక్కలు నాటుతున్న విషయం విదితమే.

## ఢిల్లీలో ఎన్‌కౌంటర్..

### ఇద్దరు దుండగులు హతం

న్యూఢిల్లీ,ఫిబ్రవరి17(ఆర్ఎన్ఎ): దేశ రాజధాని ఢిల్లీలో జరిగిన ఎదురుకాల్పుల్లో ఇద్దరు దుండగులు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. పోలీసుల వివరాల ప్రకారం.. పలు కేసుల్లో నిందితులుగా ఉన్న రాజా ఖురేషీ, రమేశ్ బహదూర్ అనే ఇద్దరు కరడుగట్టిన నేరస్థులు ఢిల్లీలోని పుల్ ప్రహ్లాద్‌పూర్ ప్రాంతంలో తలదాచుకుంటున్నారని సమాచారం అందింది. దీంతో సోమవారం ఉదయం రంగంలోకి దిగిన స్పెషల్ టీం వారిని గాలిస్తూ ఆ ప్రాంతానికి చేరుకుంది. వీరి రాకను గుర్తించిన దుండుగులు కాల్పులకు తెగబడ్డారు. దీంతో వెంటనే పోలీసులు ఎదురుకాల్పులు ప్రారంభించారు. ఈ ఘటనలో ముష్కరులిద్దరూ అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. వీరివురు పలు దొంగతనాలు, అపహరణ, హత్యా కేసుల్లో నిందితులుగా ఉన్నట్లు పోలీసులు తెలిపారు. ఇటీవల కరవాల్ నగర్‌లో జరిగిన హత్యకేసులోనూ వీరు నిందితులుగా ఉన్నారు.



సిఎం కెసిఆర్ బర్త్‌డే సందర్భంగా అసెంబ్లీ ఆవరణలో మొక్కలు నాటిన స్పీకర్ పోచారం, మండలి ఛైర్మన్ గుత్తా, చీఫ్ విప్ వినయ్ భాస్కర్, మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావుతదితరులు

## డిమార్ట్ మాల్‌లో దారుణం

**సిబ్బంది దాడిలో మృతి చెందిన విద్యార్థి తల్లిదండ్రుల ఆందోళన**

హైదరాబాద్,ఫిబ్రవరి17(ఆర్ఎన్ఎ): ఎల్బీనగర్‌లో దారుణం చోటుచేసుకుంది. ఓ ప్రముఖ మాల్‌లోని సిబ్బంది చేసిన దాడిలో ఇంటర్ విద్యార్థి అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడు హయత్‌నగర్‌లోని ఓ పేరు మోసిన కాలేజీలో ఇంటర్ చదువుతున్న సతీష్‌గా గుర్తించారు. షాపింగ్ చేయడం కోసం ఆదివారం సాయంత్రం తన స్నేహితులతో కలిసి వనస్థలిపురంలోని డీమార్ట్ మాల్‌కు సతీష్ వెళ్లాడు. అక్కడ చాక్లెట్ దొంగిలించాడని అతడిని సెక్యూరిటీ సిబ్బంది పట్టుకున్నారు. ఆ తరువాత వారిద్దరి మధ్య గొడవ అయ్యింది. ఈ క్రమంలో సెక్యూరిటీ సిబ్బంది సతీష్‌పై దాడి చేశారు. దాంతో అతడు అక్కడికక్కడే మరణించినట్లు విద్యార్థి తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. అయితే పేరెంట్స్ అనుమతి లేకుండానే సతీష్‌ను కాలేజీ యాజమాన్యం బయటకు పంపినట్లు తెలుస్తోంది. దీనిపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తును ప్రారంభించారు. అయితే ఈ ఘటనను సతీష్ కుటుంబసభ్యులు, గిరిజన నేతలు ఖండిస్తున్నారు. వనస్థలిపురంలో ఉన్న మాల్ అద్దాలను ధ్వసం చేసి తమ నిరసనను వ్యక్తం చేస్తున్నారు. మాల్ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేస్తున్నారు.

# కేసీఆర్ జన్మదినోత్సవాన హరితకానుక

**కేసీఆర్ జన్మదినోత్సవాన హరితకానుక**

**అసెంబ్లీలో మొక్కలు నాటిన స్పీకర్, ఛైర్మన్**

హైదరాబాద్,ఫిబ్రవరి17(ఆర్ఎన్ఎ): ముఖ్యమంత్రి కెసిఆర్ గారి 66వ జన్మదినాన్ని పురస్కరించుకుని అసెంబ్లీ ఆవరణలో పెద్ద ఎత్తున మొక్కలు నాటారు. కార్యక్రమంలో స్పీకర్, మండలి ఛైర్మన్ తదితరులు పాల్గొన్నారు. కేటీఆర్ ఈచ్ వన్ ప్లాంట్ పిలుపుతో అసెంబ్లీ ఆవరణలో జిమ్ సెంటర్ ప్రారంభించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఛీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ మొక్కలు నాటారు. అసెంబ్లీ ఆవరణలో గ్రీన్ ఇండియా ఛాలెంజ్‌లో భాగంగా హరితహారం కార్యక్రమాన్ని తీసుకొని గౌరవ స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి,మండలి ఛైర్మన్ సుఖేందర్ రెడ్డి, శాసన మండలి వ్యవహారాల శాఖ మాత్యులు ప్రశాంత్ రెడ్డి, శాసనమండలి ప్రభుత్వ చీఫ్ విప్ వెంకటేశ్వర్లు ,ఇతర ప్రజా ప్రతినిధులు మొక్కలు నాటడం జరిగింది. ముషీరాబాద్ రాంనగర్ వీఎస్‌టిలో ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలుఘనంగా నిర్వహించారు. తెమంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పేదలకు అల్పాహారం తో పాటు పండ్లు పాలు పంపిణీ చేసారు. పేదల జీవితాల్లో వెలుగు నింపిన ముఖ్యమంత్రి కేసీఆర్ పుట్టిన రోజు పేదలకు పండుగ రోజు అని మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు.

హరీష్ శంకర్‌తో కలసి మొక్కలు నాటిన క్రాంతి

సీఎం కేసీఆర్ పుట్టినరోజును పురస్కరించుకుని సినీ దర్శకుడు హరీష్ శంకర్, ఎమ్మెల్యే క్రాంతి కిరణ్ మొక్కలు నాటారు. సీఎం కేసీఆర్ పుట్టినరోజున తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా మొక్కలు నాటాలన్న టీఆర్ఎస్ పార్టీ శ్రేణుల పిలుపు మేరకు బంజారాహిల్స్‌లోని హరీష్ శంకర్ ఆఫీస్ ఆవరణలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా దర్శకుడు హరీష్ శంకర్ మాట్లాడుతూ... మన ప్రియతమ ముఖ్యమంత్రి కేసీఆర్‌కు జన్మదిన శుభాకాంక్షలు. హరితహారంలో పాల్గొనడం అదృష్టంగా భావిస్తున్నాను. పర్యావరణాన్ని కాపాడాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. బాల్యమిత్రుడు, ఎమ్మెల్యే క్రాంతికిరణ్‌తో ఈ కార్యక్రమంలో పాల్గొనడం సంతోషకరమన్నారు. ఎమ్మెల్యే క్రాంతికిరణ్ మాట్లాడుతూ... సీఎం జన్మదినాన్ని పురస్కరించుకుని రాష్ట్రమంతా ఈ రోజు హరితహారంలో పాల్గొంటుందన్నారు. ఎంపీ సంతోష్ కుమార్ గ్రీన్ ఇండియా ఛాలెంజ్‌లో భాగంగా తాను విసిరిన గ్రీన్ ఛాలెంజ్‌ను స్వీకరించి మొక్కలు నాటిన నా మిత్రుడు, డైరెక్టర్ హరీష్ శంకర్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మన్నె కవితతో పాటు సీనియర్ జర్నలిస్టులు పి.వి.శ్రీనివాస్, వై.జె రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

మొక్కలు నాటిన కలెక్టర్

ముఖ్యమంత్రి కేసీఆర్ 66వ జన్మదిన సందర్భంగా సోమవారం కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు మొక్కను నాటారు. అలాగే పలువురు అధికారులు కూడా మొక్కలు నాటారు. రైతు భాంధవుడు ప్రజల ఆశాజ్యోతి రాష్ట్ర అభివృద్ధి ప్రదాత బంగారు తెలంగాణకు అహర్నిశలు కృషి చేస్తున్న దార్శనికుడు అని కలెక్టర్ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. సిఎం కెసిఆర్ గొప్ప పరిపాలన దక్షుగే గాక, అపార అనుభవం ఉన్ననేత అన్నారు. అపర భగీరథుడు అంటూ, రాష్ట్రాన్ని ఆదర్శంగా తీర్చి దిద్దుతున్న గొప్ప నాయకుడు అన్నారు.

# ఆర్మీలో లింగ వివక్షతకు తావు లేదు

**పురుషులతో సమానంగా వారికీ కమాండెంట్ హోదా**

**సుప్రీం సంచలన తీర్పు**

**కేంద్రానికి స్పష్టీకరిస్తూ ఆదేశాలు**

న్యూఢిల్లీ,ఫిబ్రవరి17(ఆర్ఎన్ఎ): ఆర్మీలో కమాండ్ పాత్రలో మహిళా అధికారులు బాధ్యతలు నిర్వర్తించవచ్చని పేర్కొంటూ సుప్రీంకోర్టు సంచలన తీర్పును వెలువరించింది. మహిళా అధికారులకు పర్మినెంట్ కమిషన్‌పై వాదనల సందర్భంగా సుప్రీంసోమవారం చారిత్రక తీర్పును ప్రకటించింది. విచారణ సందర్భంగా పర్మినెంట్ కమిషన్‌పై కేంద్రం తన స్పందనను తెలియజేసింది. మహిళా అధికారులను అంగీకరించడానికి సైన్యంలోని పురుషులు సంసిద్ధంగా లేరు. యుద్ధ ఖైదీలుగా తీసుకునే ప్రమాదం ఉంది. సైన్యంలోని పురుషుల్లో ఎక్కువమంది మహిళా అధికారులను కమాండోగా అంగీకరించడానికి మానసికంగా సిద్ధంగాలేరు. అదేవిధంగా వివిధ శారీరక ప్రమాణాల ఆధారంగా పోస్టింగ్ విషయంలో స్త్రీ, పురుషులను సమానంగా చూడలేమంది. ఈ విషయంలో పరిమితులున్నాయని పేర్కొంటూ ఆర్మీ కమాండో పోస్టులకు మహిళలు తగినవారు కాదని వివరించింది. వాదనల అనంతరం సుప్రీం తీర్పును వెల్లడిస్తూ.. ఆర్మీలోని మహిళ అధికారులు కమాండింగ్ పదవులకు అర్హులేనని పేర్కొంది. పురుష అధికారులతో సమానంగా కమాండింగ్ స్థానాలను మహిళా అధికారులు పొందవచ్చని తెలిపింది. ఇందుకు సంబంధించిన మార్పులను మూడు నెలల్లో అమలు పరచాలని ఆదేశించింది. ప్రభుత్వ వాదనలు వివక్షాపూరితంగా, కలతపెట్టేవిగా అంతేకాకుండా ఓ మూస ధోరణిలో ఉన్నాయంది. స్త్రీ, పురుషుల మధ్య ఆర్మీ వివక్ష చూపించొద్దని సుప్రీం పేర్కొంది. ఆర్మీలో మహిళలకు శాశ్వత కమిషన్ హోదా ఇవ్వాలని, మహిళా అధికారులు కమాండ్ పోస్టింగ్‌కూ అర్హులని సర్వోన్నత న్యాయస్థానం సోమవారం చారిత్రక తీర్పు వెలువరించింది. సర్వీసులో ఎంతకాలం ఉన్నారనే దానితో సంబంధం లేకుండా మహిళా అధికారులందరికీ శాశ్వత కమిషన్ హోదా వర్తిస్తుందని తీర్పులో పేర్కొంది. ఢిల్లీ హైకోర్టు నిర్ణయాన్ని సవాల్ చేస్తూ కేంద్ర ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్‌పై సుప్రీంకోర్టు స్పందిస్తూ ఆర్మీలో మహిళా అధికారులందరికీ మూడునెలల్లోగా శాశ్వత కమిషన్ హోదాను మంజూరు చేయాలని ఆదేశించింది. పురుషుల మాదిరే మహిళా అధికారుల నియామక నిబంధనలు ఒకేలా ఉండాలని తేల్చిచెప్పింది. శారీరక లక్షణాలను కారణంగా చూపుతూ వారికి శాశ్వత కమిషన్ హోదా నిరాకరించడాన్ని కోర్టు తప్పుపడుతూ లింగ అసమానత్వపు ధోరణిని కేంద్రం విడనాడాలని హితవు పలికింది. మహిళల శారీరక లక్షణాలతో వారి సామర్థ్యాన్ని అంచనావేయడం మహిళలకు, సైన్యానికి అవమానకరమని జస్టిస్ డీవై చంద్రచూడ్ నేతృత్వంలోని బెంచ్ ఆందోళన వ్యక్తం చేసింది. మహిళా అధికారులను కమాండ్ పోస్టులకు నిరాకరించడం పక్షపాతపూరిత నిర్ణయమని, సమానత్వ హక్కుకు విరుద్ధమని స్పష్టం చేసింది.

# కరోనా వైరస్ ప్రచారం

**భారీగా పడిపోయిన చికెన్ విక్రయాలు**

**లబోదిబోమంటున్న వ్యాపారులు**

హైదరాబాద్,ఫిబ్రవరి17(ఆర్ఎన్ఎ): హైదరాబాద్ సహా అనేకప్రాంతాల్లో చికెన్ దరలు దారుణంగా పడిపోయాయి. ఎంతగా అంటే సగానికి సగం అని పౌల్ట్రీ నిర్వాహకులు ఆందోళన చెందుతున్నారు. దీనికితోడు అమ్మకాఉల కూడా దారుణంగా పడిపోయాయి. కోవిడ్–19 లేదా కరోనా వైరస్ ఇప్పుడు పౌల్ట్రీ రైతులను కష్టాల్లోకి నెట్టింది. ఈ వైరస్ బారిన పడి కోళ్లు చనిపోతున్నాయనే దుష్ప్రచారం చికెన్ అమ్మకాలపై తీవ్ర ప్రభావం చూపుతోంది. సాధారణంగా వచ్చే వీవీఎన్‌డీ వైరస్ ప్రస్తుతం కోళ్లకు సోకుతుండటంతో అవి మృత్యువాత పడుతున్నాయి. కోడిమాంసం తినడం వల్ల కోవిడ్ సోకుతుందనే ప్రచారం జరగుతుండటంతో పౌల్ట్రీ పరిశ్రమ సంక్షోభంలో పడింది. చికెన్ తినడం వల్ల కోవిడ్ సోకుతుందని ఎక్కడా నిర్ధారణ కాలేదని, అదంతా తప్పుడు ప్రచారమేనని అధికారులు చెబుతున్నారు. అయినా మాంసాహార ప్రియులు చికెన్ పేరు చెబితేనే భయపడిపోతున్నారు. సాధారణంగా వారంలో నాలుగైదు రోజులు మాంసాహారం తప్పనిసరిగా తినేవారు రెండు వారాలుగా నోరు కట్టేసుకుంటున్నారంటే అతిశయోక్తి కాదు. ఒక్క ఆదివారం రోజునే అధికంగా చికెన్ విక్రయాలు జరుగుతాయని వ్యాపారులు చెబుతున్నారు. ప్రస్తుతం అమ్మకాలు నిలిపివేయడంతో చికెన్, మటన్ దుకాణాలు మూతపడ్డాయి. ఎప్పుడూ రద్దీగా ఉండే చికెన్, మటన్ షాపులు ఇప్పుడు వెలవెలబోతున్నాయి. గుడ్డు తినేందుకు కూడా వినియోగదారులు వెనుకంజ వేస్తున్నారు. అందుకే ఎగ్ ధర కూడా సగానికి పడిపోయింది. ముక్క లేనిదే ముద్ద దిగని కుటుంబాలు కోకొల్లలు. ఇప్పుడు వారంతా మాంసాహార రుచులకు దూరమైపోయారు. చికెన్, మటన్ అమ్మకాలపై కరోనా వైరస్ ప్రభావం పడింది. సోషల్ మీడియాలో మాంసాహారం తినడం వల్లే చైనాలో కరోనా వైరస్ వ్యాప్తి చెందిందని ప్రచారం జరగడంతో మాంసప్రియులు ఆ పదార్థాలు తినేందుకు వెనకడుగు వేస్తున్నారు. మరోవైపు వీవీఎన్‌డీ (కొక్కెర వ్యాధి) వైరస్ కోళ్లకు సోకుతుండటంతో పెద్ద ఎత్తున కోళ్లు మృత్యువాత పడుతున్నాయి. ఈ పరిస్థితుల్లో మాంసాహారాన్ని తాత్కాలికంగా తినడం తగ్గించారు. గత పక్షం రోజులులగా పలు జిల్లాల్లో మాంసాహార విక్రయాలు నిలిచిపోవడంతో అటు వ్యాపారులువ్యాపారులు ఇటు పౌల్ట్రీ యజమానులు కోట్ల మేర నష్టపోయారు. ఇది ఎంతకాలం సాగుతుందో అని ఆందోళన చెందుతున్నారు.

## 2022 నుంచి మిలిటరీ థియేటర్ కమాండ్లు : బిపిన్ రావత్

హైదరాబాద్, ఫిబ్రవరి 17: భారత్‌లో రెండు నుంచి అయిదు థియేటర్ కమాండ్లను ఏర్పాటు చేయాలనుకుంటున్నట్లు చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ జనరల్ బిపిన్ రావత్ తెలిపారు. తొలి థియేటర్ కమాండ్ 2022లో ప్రారంభం అయ్యే సూచనలు ఉన్నట్లు ఆయన చెప్పారు. యుద్ధ సమయంలో అన్ని రక్షణ దళాలు ఒకే లక్ష్యంతో పనిచేసేందుకు థియేటర్ కమాండ్లు ఉపకరిస్తాయి. అయితే జమ్మూకశ్మీర్‌కు ప్రత్యేక థియేటర్ కమాండ్ ఉంటుందని, కానీ దాన్ని ఇప్పుడే ఫైనలైజ్ చేయలేదన్నారు. థియేటర్ కమాండ్‌లో.. ఆర్మీ, నేవీ, ఎయిర్‌ఫోర్స్ దళాలన్నీ కలిసి ఒక కమాండ్‌గా పనిచేస్తాయి. లాజిస్టిక్స్, ట్రైనింగ్ కోసం ప్రత్యేక జాయింట్ కమాండ్లు ఉంటాయన్నారు. మిలిటరీ థియేటర్ కమాండ్ల గురించి ప్రస్తుతం స్టడీ జరుగుతోందని, దాని రిపోర్ట్ వచ్చిన తర్వాత తుది నిర్ణయం తీసుకుంటామని జనరల్ రావత్ తెలిపారు. 2021లో ఎయిర్ డిఫెన్స్ కమాండ్‌ను ఆరంభించనున్నట్లు తెలుస్తోంది.



సిఎం కెసిఆర్ బర్త్‌డే సందర్భంగా బల్కంపేట ఎల్లమ్మ దేవాలయం దగ్గర మొక్కలు నాటిన ఎంపి సంతోష్ కుమార్

# చైనాకు భారత్ వైద్య సహాయం

**వైద్య సామాగ్రితో వుహాన్‌కు త్వరలో ప్రత్యేక విమానం**

బీజింగ్,ఫిబ్రవరి17(ఆర్ఎన్ఎ): కొవిడ్ 19(కరోనా వైరస్)తో అల్లాడిపోతున్న చైనాకు అండగా ఉండేందుకు భారత్ ముందుకొచ్చింది. ఆ దేశానికి వైద్య సహాయం అందిస్తామని ప్రకటించింది. త్వరలోనే వైద్య సామగ్రితో ఓ సహాయక విమానాన్ని వుహాన్ నగరానికి పంపించనట్లు చైనాలోని భారత ఎంబసీ వెల్లడించింది. 'కొవిడ్–19 వైరస్‌పై పోరాటంలో చైనాకు సాయం చేసేందుకు భారత ప్రభుత్వం సిద్ధంగా ఉంది. ఇందుకోసం ఈ వారాంతంలో వైద్య సామగ్రితో ఓ సహాయక విమానాన్ని వుహాన్‌కు పంపించనుంది. తిరుగు ప్రయాణంలో పరిమిత సంఖ్యలో భారతీయులను స్వదేశానికి తీసుకెళ్లే వీలుంది' అని ఎంబసీ ట్విటర్ వేదికగా వెల్లడించింది. వుహాన్, హుబెయ్ ప్రాంతాల్లో ఉన్న భారతీయులు ఈ విమానంలో స్వదేశానికి రావాలనుకుంటే సోమవారం రాత్రి 7 గంటల్లోగా రాయబార కార్యాలయాన్ని సంప్రదించాలని సూచించింది. కొవిడ్–19 నానాటికీ తీవ్ర రూపం దాలుస్తోన్న విషయం తెలిసిందే. ఇప్పటికే ఈ వైరస్ కారణంగా చైనాలో మృతుల సంఖ్య 1700 దాటింది. 70వేల మందికి పైగా కొవిడ్ బారిన పడ్డారు. కాగా.. వైరస్ బాధితుల సంఖ్య రోజురోజుకీ పెరుగుతుండటంతో చైనాలో మాస్క్‌లు, గ్లౌజుల వంటి వైద్య పరికరాల కొరత ఏర్పడింది.

## చరిత్రలో నేటినిజం



కం॥ కారణ జన్ముని వీరుని,
భారత సంస్కృతిని నిల్పు భక్తాగ్రేసరుండౌ
'శ్రీరామకృష్ణు' జీవన
సారమ్మును విశదపరుప శక్యంబగునే!!

(ఫిబ్రవరి 18 శ్రీరామకృష్ణ పరమహంస జననం..)



–రాధశ్రీ
సెల్: 9494481210

# ఇది మరో అనివార్యం...

"చైనా మీ సరిహద్దులో ఉన్న దేశం కాకపోయినప్పటికీ..."అని డొనాల్డ్ ట్రంప్ గతంలో మన ప్రధానమంత్రి నరేంద్ర మోదీని కలిసినప్పుడు మాటల సందర్భంలో అన్నాడట! నరేంద్ర మోదీ విస్మయ చకితుడయ్యాడట... అప్పటి అమెరికా విదేశాంగ మంత్రి రెక్స్ టిల్లర్‌సన్ చేతులతో ముఖాన్ని దాచుకున్నాడట!! 'సుస్థిర ధీమంతుడు'- ఎ వెరీ స్టేబుల్ జీనియస్- అన్న ఆంగ్ల గ్రంథంలో రచయితలు ఫిలిప్ రూకర్, కెరోల్ లయనింగ్ ఈ సంగతిని ఉల్లేఖించినట్టు గత నెలలో ప్రచారమైంది! ప్రపంచంలోని వివిధ దేశాల భౌగోళిక, నైసర్గిక స్థితిని విద్యావంతులందరూ తెలిసికోవలసిన అవసరం లేదు! కానీ ఒక దేశపు ప్రభుత్వ అధినేత, తాను చర్చలు జరుపుతున్న మరో సార్వభౌమ ప్రభుత్వ అధినేతకు సంబంధించిన దేశపు భౌగోళిక స్థితిని తెలుసుకోవడం కనీసపు విజ్ఞత... మన ప్రధానితో చర్చలు జరిపిన సందర్భంగా ట్రంప్ ఈ విజ్ఞతను సైతం కోల్పోయాడు... దౌత్య నిర్లక్ష్యానికి ఇది 'ప్రశాంత సాగర'మంత నిదర్శనం! అమెరికా అధ్యక్షులలోని ఎక్కువ మంది మన దేశం పట్ల ఈ నిర్లక్ష్యవైఖరిని ప్రదర్శించడం చరిత్ర... జమ్మూకశ్మీర్ గురించి మనకూ పాకిస్తాన్‌కూ మధ్య మధ్యవర్తిత్వం వహించడానికి డొనాల్డ్ ట్రంప్ ఉవ్విళ్లూరుతుండడం 'నిర్లక్ష్య' ప్రవర్తనకు మరో నిదర్శనం... మన దేశానికీ పాకిస్తాన్‌కూ మధ్యగల అన్ని వివాదాలకు పరిష్కారాన్ని కేవలం ద్వైపాక్షిక చర్చల ద్వారా సాధించాలన్నది *1972*లో కుదిరిన 'సిమ్లా ఒప్పందం' స్ఫూర్తి! కానీ 'జమ్మూకశ్మీర్' "వివాదం"పరిష్కారంకోసం మన దేశానికీ, పాకిస్తాన్‌కూ మధ్య మధ్యవర్తిత్వం వహిస్తానని డొనాల్డ్ ట్రంప్ పదే పదే ప్రకటించడం అనభిజ్ఞత- ఇగ్నోరెన్స్-కు మాత్రమేకాదు, అహంకారానికీ- యారగెన్స్- కూడ చిహ్నం...

నేటి నిజం
మంగళవారం 18-2-2020

ప్రమేయం కల్పించుకొనడానికి యత్నిస్తుండడం డొనాల్డ్ ట్రంప్ పర్యటనకు మరిన్ని విచిత్ర నేపథ్య భూమికలు! నిజానికి 'జమ్మూకశ్మీర్' వివాదం కాదు, మన దేశపు అంతర్గత వ్యవహారం.

పాకిస్తాన్ దురాక్రమిత జమ్మూకశ్మీర్ మాత్రమే వివాదం! కానీ వాస్తవాలు తెలుసుకోలేని, తెలుసుకొనడానికి సిద్ధంగా లేని ఈ వివిధ దేశాలు 'పాకిస్తాన్ దురాక్రమిత జమ్మూకశ్మీర్'ను గురించి మాట్లాడడం లేదు. మన జమ్మూకశ్మీర్‌ను గురించి మాత్రమే వ్యతిరేక వ్యాఖ్యలు చేస్తున్నారు! ఈ నేపథ్యంలో అంతర్జాతీయంగా అమెరికాతో మన దేశానికి మైత్రి అనివార్యం

ఇలా అమెరికా ప్రభుత్వం మాత్రమేకాక 'ఐరోపా సమాఖ్య'వారు, ఇస్లాం మత రాజ్యాంగ వ్యవస్థలున్న దేశాల కూటమి- ఆర్గనైజేషన్ ఆఫ్ ఇస్లామిక్ కంట్రీస్- ఓఐసి-వారు, చైనా ప్రభుత్వంవారు మన 'జమ్మూకశ్మీర్' విషయంలో అక్రమ అయిపోయింది.

పాకిస్తాన్ ప్రభుత్వం చైనా చంకబిడ్డగా మారిన నేపథ్యంలో అమెరికాకు కూడ మన దేశంతో మైత్రి అనివార్యం అయిపోయింది! అందువల్ల డోనాల్డ్ ట్రంప్ విచిత్ర వర్తనతోను, అహంకార ప్రవృత్తితోను నిమిత్తం లేకుండా భారత అమెరికా బంధం బలపడడం అంతర్జాతీయ అనివార్యం... హిందూ, మహాసముద్ర, ప్రశాంత మహాసాగర ప్రాంతాలలో చైనా జరుపుతున్న వ్యూహాత్మక దురాక్రమణకు పటిష్ఠమైన ప్రతిఘటన భారత, అమెరికా మైత్రి! ఐక్యరాజ్యసమితిలో 'కశ్మీర్'ను ప్రస్తావించడానికి చైనా చేస్తున్న ప్రయత్నాల వైఫల్యానికి కారణం ఈ 'మైత్రి'...! ఈ మైత్రి అమెరికానుంచి ఆయుధాల దిగుమతికి ప్రాతిపదిక! మనకు అతిపెద్ద ఆయుధ విక్రేతగా అమెరికా అవతరించనుంది! రక్షణోత్పత్తుల రంగంలో మనం స్వయం సమృద్ధిని సాధించలేకపోవడం ఈ మైత్రిని అనివార్యం చేస్తోంది. రష్యా ప్రభుత్వం మన దేశపు మైత్రి కంటె చైనా చెలిమికి ప్రాధాన్యం ఇస్తోంది... అమెరికాతో మన బంధం బలపడుతుండడానికి ఇది మరో అనివార్యం...

## 10 రోజులు పట్టణ ప్రగతి



హైదరాబాద్, ఫిబ్రవరి 17: రాష్ట్ర వ్యాప్తంగా పట్టణ ప్రగతి కార్యక్రమాన్ని ఈ నెల 24 నుంచి పది రోజుల పాటు నిర్వహించాలని ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు అధ్యక్షతన ఆదివారం జరిగిన మంత్రిమండలి సమావేశం నిర్ణయించింది. ఈ కార్యక్రమానికి విధి విధానాలు ఖరారు చేయడానికి మంగళవారం ప్రగతిభవన్‌లో రాష్ట్రస్థాయి మున్సిపల్ సదస్సు నిర్వహించాలని మంత్రివర్గం నిర్ణయించింది. ఈ సదస్సుకు మున్సిపల్ మేయర్లు, చైర్ పర్సన్లు, కమిషనర్లు, కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, ఎమ్మెల్యేలను ఆహ్వానిస్తారు. పౌరసత్వ చట్ట సవరణ చట్టాన్ని (సీఏఏ) రద్దు చేయాలని కేంద్రాన్ని కోరుతూ మంత్రిమండలి మరో కీలకమైన నిర్ణయం తీసుకుంది. కేరళ, పంజాబ్, రాజస్థాన్, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాల తరహాలో ఈ మేరకు శాసనసభలో తీర్మానం చేయాలని కూడా మంత్రిమండలి నిర్ణయించింది. ఇలాఉండగా చక్కని నగర జీవన వ్యవస్థపై పయనం సాగటమే లక్ష్యంగా పట్టణ ప్రగతి కార్యక్రమానికి పునాది ఏర్పడాలని సీఎం కేసీఆర్ ఈ సందర్భంగా ఆకాంక్షించారు. పౌరులనకు మెరుగైన సేవలు అందాలని, ప్రజలకు విస్తృతమైన భాగస్వామ్యంతో ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కేసీఆర్ పిలుపునిచ్చారు. మున్సిపల్ సదస్సు జరిగే అదేరోజు మధ్యాహ్నం సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణానికి తీసుకెళ్లాలని సమావేశం నిర్ణయించింది. అక్కడ ఏర్పాటు చేసిన వెజ్, నాన్‌వెజ్ మార్కెట్లను, శ్మశాన వాటికలను వీరికి చూపిస్తారు. జీహెచ్‌ఎంసీకి ప్రతినెలా రూ.78 కోట్లు, ఇతర నగరాలకు రూ.70 కోట్లు విడుదల చేయాలని ఆర్థిక సంఘాన్ని కోరింది. 14వ ఆర్థిక సంఘం ద్వారా రావాల్సిన రూ.811 కోట్లలో రూ.500 కోట్లు మున్సిపాలిటీలకు, కార్పొరేషన్లకు, రూ.148 కోట్లు జీహెచ్‌ఎంసీకి కేటాయించాలని మంత్రిమండలి నిర్ణయించింది. పట్టణాల్లో విద్యుత్ సరఫరా వ్యవస్థను మెరుగుపరచడానికి ఆధునిక పద్ధతులు అవలంభించాలి. రాజీవ్ స్వగృహ, అభయహస్తం, బంగారుతల్లి, వడ్డీలేని రుణం తదితర పథకాలపై క్షణ్ణంగా అధ్యయనం చేయాలని మంత్రిమండలి నిర్ణయించింది. రాజీవ్ స్వగృహ ఇళ్లను వేలం వేయాలని నిర్ణయించింది. దీనికి సంబంధించిన విధివిధానాల ఖరారుకు సీనియర్ ఐఏఎస్ అధికారిణి చిత్రా రామచంద్రన్ అధ్యక్షతన కమిటీని ఏర్పాటు చేస్తూ సభ్యులుగా ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి రామకృష్ణారావు, మున్సిపల్ శాఖ ముఖ్య కార్యదర్శి అర్విందేకుమార్‌ను నియమించింది. అభయహస్తం పథకాన్ని సమీక్షించే బాధ్యతను మంత్రి హరీశ్‌రావు, ఐఏఎస్‌అధికారి సందీప్ సుల్తానియాకు అప్పగించింది. తెలంగాణ లోకాయుక్త చట్టంపై తీసుకొచ్చిన ఆర్డినెన్స్‌కు మంత్రిమండలి ఆమోదం తెలిపింది. బడ్జెట్ సమావేశాల్లో లోకాయుక్త బిల్లు ప్రవేశ పెట్టాలని మంత్రి మండలి నిర్ణయించింది. మేడారం సమ్మక్క-సారాలమ్మ జాతర ఘనంగా నిర్వహించడం పట్ల ఉమ్మడి వరంగల్ జిల్లా మంత్రులతో పాటు మంత్రులు పువ్వాడ అజయ్‌కుమార్, కేటీఆర్, డీజీపీ, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని మంత్రిమండలి అభినందించింది.

## రవాణా వ్యవస్థకు అధికా ప్రాధాన్యం

### -రోడ్ల నిర్మాణంతో మారనున్న రూపురేఖలు

ఆదిలాబాద్,ఫిబ్రవరి17(ఆర్ఎన్ఎ): ఉమ్మడి ఆదిలాబాద్‌లో రోడ్ల అభివృద్ధికి ప్రతిపాదనలు, పనులు మొదలు కావడంతో రవాణా వ్యవస్థ మెరుగు పడనుంది. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో 44వ జాతీయ రహదారి తర్వాత అత్యంత రద్దీగా ఉండేది గుడిహత్నూర్, ఉట్నూర్, ఆసిఫాబాద్, మంచిర్యాల రహదారి. దీంతో దీన్ని విస్తరించాలని ప్రభుత్వం నిర్ణయించింది. గతంలో రోడ్డు ప్రమాదాలు సైతం తరచూ జరగడంతో డబుల్‌లైను రోడ్డు నిర్మాణాన్ని ప్రారంభించారు. మధ్యలో కొన్ని అటవీశాఖ అనుమతులు రావాల్సి ఉంది.మారుమూల గ్రామాలను కలిపేలా రోడ్ల నిర్మాణం సాగుతోంది. నిత్యం రద్దీగా ఉండే గుడిహత్నూర్, ఉట్నూరు, కెరమెరి, ఆసిఫాబాద్ రోడ్డును జాతీయరహదారిగా మార్చబోతున్నారు. ఆసిఫాబాద్ ఏరియాలో నుంచి మహారాష్ట్రను కలుపుతూ అంతర్రాష్ట్ర రహదారి ఉండడంతో దీన్ని జాతీయరహదారిగా విస్తరించి మహారాష్ట్ర హైవేకు కలపాలని ప్రభుత్వం ప్రతిపాదించింది. ఇది జాతీయ రహదారిగా మారితే ఆదిలాబాద్, కుమురంభీం ఆసిఫాబాద్ జిల్లాలకు లబ్ది చేకూరుతుంది. గుడిహత్నూర్ నుంచి ఇంద్రవెల్లి, ఉట్నూర్, జైనూర్, కెరమెరి మండలాల మీదుగా ఆసిఫాబాద్ వరకు రోడ్డు మొత్తం 105 కిలోమీటర్లు ఉంది. ఇందులో కెరమెరి మండల ప్రాంతంలో ఈ రోడ్డు గుండా దాదాపు 12 కిలోమీటర్ల వరకు అటవీ ప్రాంతం ఉంది. అధికారులు రహదారి విస్తరణ కోసం అటవీశాఖ అనుమతులకు ప్రతిపాదన లను పంపారు. గుడిహత్నూర్, ఉట్నూర్, కెరమెరి, ఆసిఫాబాద్ వరకు డబుల్ రోడ్డు నిర్మాణ పనులు కొనసాగు తున్నాయి. ఈ రహదారిని జాతీయరహదారిగా కేంద్ర ప్రభుత్వం గుర్తిస్తే రోడ్డును నాలుగువరుసలుగా విస్తరించే అవకాశాలున్నాయి. ఈ ప్రాంతమంతా దాదాపు ఏజెన్సీ ఏరియా కావడంతో జాతీయరహదారి వెంట ఉన్న భూములకు విలువ పెరిగే వీలుంది. పరిశ్రమల స్థాపనకు అవకాశం ఉంటుంది. కుమురంభీం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంగా రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌తో పాటు మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాలు, తెలంగాణ రాష్ట్రంలోని పలు జిల్లాలకు వెళ్లేందుకు ప్రజా రవాణా వ్యవస్థ మరింత మెరుగుపడుతుంది. ఆసిఫాబాద్ నుంచి వెళ్లే అంతర్రాష్ట్ర రహదారిని ప్రస్తుతం హైదరాబాద్, నాగ్‌పూర్ రహదారిగా పిలుస్తారు. ఆసిఫాబాద్ నుంచి మంచిర్యాల సిర్పూర్ కాగజ్‌నగర్‌తో పాటు మంచిర్యాల మీదుగా కరీంనగర్, వరంగల్, హైదరాబాద్‌లకు వెళ్లొచ్చు. గడిహత్నూర్ నుంచి ఆసిఫాబాద్ వరకు గల రోడ్డును జాతీయరహదారిగా గుర్తిస్తే ఈ ప్రాంతమంతా శరవేగంగా అభివృద్ధి సాధ్యమవుతుంది. మహారాష్ట్రలోని చంద్రాపూర్ జిల్లా లకర్‌కోట, బల్లార్షా, రాజురా తదితర గ్రామాలు ఆసిఫాబాద్ జిల్లా కేంద్రానికి దగ్గరగా ఉన్నాయి. లకర్ కోట్ దాటిన తర్వాత కుడివైపు రోడ్డుకు వెళితే ఛత్తీస్‌గఢ్ గ్రామాలున్నాయి. ఈ మూడు రాష్ట్రాల ప్రజల రాకపోకలకు రవాణా సౌకర్యం మరింత మెరుగుపడనుంది.

# భారత రాజకీయాలకు దిక్సూచి కెసిఆర్

హైదరాబాద్, ఫిబ్రవరి 17:సాదాసీదా నేతగా ఎదిగిన తెలంగాణ ఉద్యసూరీడు కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు అనే మూడక్షరాల కెసిఆర్ ఇప్పుడు దేశంలో పరిచయం లేని నేతగా అసవరమైతే ప్రత్యమ్నాయ నేతగా ఎదిగారు. తెలంగాణ ఉద్యమానికి ముందు ఆయన టిడిపిలో ఓ మాజీమంత్రి. డిప్యూటీ స్పీకర్ మాత్రమే. కానీ తెలంగాణ ఉద్యమాన్ని భుజానికెత్తుకున్న తరవాత ఆయన తిరుగులేని నేతగా ఎదిగారు. ఆయనకు భాష,యాస బాగా కలసి వచ్చింది. భారత రాజకీయాలతో పాటు ఆధునిక ప్రపంచ రాజకీయాలను సైతం ఔపోసన పట్టిన రాజకీయ దురంధరుడు. కెసిఆర్ బిజెపిలో ఉండివుంటే మోదీ స్థానంలో ఇప్పుడు ఉండేవారు. విపక్ష నేతల్లో ఐక్యత కొరవడడం, ఎవరికి వారు తామే ప్రధానిగా ఊహించుకోవడం వల్ల భారత రాజకీయాల్లో బిజెపికి ప్రత్యామ్నాయం కుదరడం లేదు. ఒకవేళ ప్రతిపక్షాలు తమ విభేదాలను పక్కన పెట్టి, ప్రధాని కావాలన్న తమ ఆశలను పక్కకు నెట్టి కెసిఆర్‌ను ముందుకు తీసుకుని వస్తే సమర్థమైన జాతీయ నేతగా కెసిఆర్ ప్రజలకు కనిపిస్తారు. మమతా బెనర్జీ, మాయావతి, రాహుల్ గాంధీ, శరద్ పవార్, లెఫ్ట్ తదితర నేతలంతా ఈ విషయంలో ఆలోచన చేసి, ఎవరికి వారు తమ భేషజాలు వదులుకుని నిస్వార్థంగా ముందుకు వస్తే మోడీకి కెసిఆర్ ప్రత్యామ్నాయంగా నిలుస్తారు. భారత దేశంలో ఇప్పుడున్న అనేకమంది నేతలకన్నా కెసిఆర్ తన వాక్చాతుర్యంతో ప్రజల్లోకి నేరుగా దూసుకుని వెళ్లగలరు. ఆ నేర్పూ,ఓర్పూ ఆయనకు మాత్రమే సొంతం. 66వ పడిలో పడిన వేళ కెసిఆర్ ఇంకా చలాకీగా, దేశ రాజకీయాల కోసం పనిచేసే సత్తా ఉన్ననేతగా మనం గుర్తించక తప్పదు. తెలంగాణ ఉద్యమ కోసం ప్రత్యర్థులను చిత్తు చేయడానికి కెసిఆర్ వేయని ఎత్తు లేదు. తెలంగాణ సాధన లక్ష్యంగా ఆయన చేసిన అనేక సాహసాలకు ప్రజలు జేజేలు కొట్టారు. తెలంగాణ ఏర్పడ్డ తరవాత కూడా అదే ఎత్తులతో అనేక పథకాలతో ఆయన 2014 ఎన్నికల్లో అధికారంలోకి వచ్చారు. అనేక పథకాలను అమలు చేశారు. మళ్లీ అదే ధీమాతో రెండోమారు అధికారంలోకి రావడంతో పాటు తిరుగులేని నేతగా తన స్థానాన్ని పదిల పర్చుకున్నారు. ప్రధానంగా కెసిఆర్ రైతుల ఎజెండాను భుజానికి ఎత్తుకున్నారు. రైతుబంధుతో పాపులర్ అయిన కెసిఆర్ ఇప్పుడు వారిని స్వశక్తిపై నిలబడే నేతలగా ఎదిగేలా చేసేందుకు కంకణం కట్టుకున్నారు. దేశంలో ఆర్థిక,సామాజిక రంగాలపైనే కాకుండా భౌగోళిక రంగాలను బాగా ఆకళింపు చేసుకున్న కెసిఆర్‌కు దేశాన్ని ఎలా ముందుకు తీసుకుని వెళ్లాలన్న లక్ష్యశుద్ది ఉంది. అలాగే వివిధ పథకాల ద్వారా లబ్ది పొందిన వారు ఓటు బ్యాంక్‌గా మారారు. అందుకే ఇటీవలి ఎన్నికల్లో అన్నింటా విజయఢంకా మోగించారు. భారతదేశంలోనే గొప్ప రైతులు, ధనవంతులైన రైతులు, ధనవంతులైన యాదవులు ఎక్కడ ఉన్నారంటే.. తెలంగాణ రాష్ట్రంలోనే అని చెప్పుకోవాలన్న లక్ష్యంతో పథకాలను అమలు చేస్తూ ముందుకు సాగుతున్నారు. దళితులు, గిరిజనుల అభివృద్ధికి ఎన్నో కార్యక్రమాలు చేపట్టారు. దేశంలోనే అతి ఎక్కువ ఆర్థికప్రగతి సాధించిన నేతగా నిలిచారు. 24 గంటలు కరంట్ అందిస్తున్న ఏకైక రాష్ట్రంగా తెలంగాణను భారతదేశ చిత్రపటంలో ముందుంచారు. అతికొద్ది సమయంలోనే దీన్ని సాధించి, సాకారం చేశారు. మిషన్ భగీరథ..కాళేశ్వరం ప్రాజెక్ట్.. డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల నిర్మాణం..ఇవన్నీ కూడా కెసిఆర్ కలల ప్రాజెక్టులు. నీళ్లు,నిధులు నియామకాలు అన్న స్లోగన్‌తో ఉద్యమాన్ని గమ్యం చేరేలా చేసి...అధికారం చేపట్టిన తరవాత ఇలాంటి పథకాలను ప్రజల్లోకి తీసుకుని వెళ్లారు. ప్రస్తుతం అమలవుతున్న వాటిలో మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ ముఖ్యమైనవి. ఇకపోతే డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లలో కూడా తెలంగాణ ఓ వెలుగు వెలుగనుంది. దేశానికి ఈ పథకం ఆదర్శంగా మారింది. తన దత్తత గ్రామాలైన ఎర్రవల్లి, నర్సన్నపేటల రూపు రేఖలను మార్చి పేదల ఇళ్లకు కొత్త అర్థం చెప్పాక ఇప్పుడు పెద్ద ఎత్తున డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల నిర్మాణం సాగుతోంది. రెండు పడకగదుల ఇళ్లు ఇప్పుడు రాష్ట్ర వ్యాప్తంగా లక్షలాది మందిలో కొత్త ఆశలు చిగురింపజేశాయి. దాదాపు అన్ని నియోజక వర్గాల్లో డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల నిర్మాణం శరవేగంగా సాగుతున్నాయి. ప్రధానంగా ఈ నాలుగేళ్లలో విద్యుత్ సమస్యను అధిగమించారు. అది కొని ఇస్తున్నారా..లేక మరో రకంగా ఇస్తున్నారా అన్నది అప్రస్తుతం. ఎందుకంటే కరెంట్ వెతలతో నానా కష్టాలు పడ్డ సామాన్యులకు, రైతులకు, పారిశ్రామిక వేత్తలకు కరెంట్ లేదు..రాదు అన్న ఆలోచన లేకుండా చేసిన ఘనత కెసిఆర్‌దే. తెలంగాణ ఏర్పడ్డ తరవాత గత ఐదారేళ్ల కాలం పరిశీలిస్తే సిఎం కెసిఆర్ కీలక నిర్ణయాలు తీసుకుని ప్రజా సంక్షేమానికి పెద్దపీట వేశారనే చెప్పాలి. ఇలాంటి నిర్ణయాలతో తెలంగాణ పురోగమనంలో కీలక అడుగులు పడ్డాయి. ప్రధానంగా జిల్లాల విభజన,కొత్త జిల్లాల ఏర్పాటు చారిత్రక ఘట్టంగా పేర్కొనాలి. పాలనా వికేంద్రీకరణలో ఇదో మైలురాయి. స్వాతంత్ర్యం వచ్చాక ఇంతటి కీలక నిర్ణయాలు తీసుకున్న దాఖలాలు లేవు. 10 జిల్లాలు ఉన్న తెలంగాణను పాలనా వికేంద్రీకరణలో భాగంగా 33 జిల్లాల్లో చేశారు. కల్యాణలక్ష్మి, షాదీముబారక్ లాంటివి పేదలకు వరంగా నిలిచాయి. అన్నింటికి మించి హరితహారం కార్యక్రమం తెలంగాణకు పెద్ద అసెట్ అయ్యింది. తెలంగాణలో కోతులు వాపస్ పోవాలన్న నినాదం ఊరావాడా సాగింది. మొక్కల పెంపకం పెద్ద ఉద్యమంగా సాగుతోంది. నిరంతర విద్యుత్,నీటి సరఫరా, ఎరువులు విత్తనాలు అందచేత, పెట్టుబడి సాయం కింద ఎకరాకు 10వేలు అందచేసే కార్యక్రమం, రైతులకు బీమా పథకం..ఇవన్నీ కూడా అద్భుతాలు గానే చూడాలి. కెజి టూ పిజిలో భాగంగా గురుకులాల ఏర్పాటు కూడా ఓ విప్లవాత్మకమైన మలుపుగా చెప్పుకోవాలి. ఇలాంటి పథకాలను ఆలోచించడం కాదు...ఆచరణలో చేసి చూపిన నేతగా భారతదేశంలో ఒక్క కెసిఆర్ మాత్రమే కనబడతారు. అందువల్ల విపక్షాలు ఏకమై కెసిఆర్ నాయకత్వంలో ఫ్రంట్ కడితే అది తప్పకుండా బిజెపికి ప్రత్యామ్నాయం కాగలదు. మోడీకి ధీటైన నేతగా కెసిఆర్ నిలవగలరు. ప్రజలను తనవైపు తిప్పుకునే సాహసం కెసిఆర్ మాత్రమే చేయగలరు.

## జాతీయ రాజకీయాలపై కెసిఆర్ అధ్యయనం

### సమయం కోసం వేచి చూస్తున్న ఉద్యమనేత
### పరిస్థితులు అనుకూలించే అవకాశం కోసం చూపు

హైదరాబాద్,ఫిబ్రవరి17(ఆర్ఎన్ఎ): కెసిఆర్ జాతీయ రాజకీయాల్లో ఎప్పుడు ప్రవేశిస్తారన్న చర్చ ఇప్పుడు సర్వత్రా సాగుతోంది. ప్రత్యామ్నాయరాజకీయానలు బలోపేతం చేయడంలో ఇప్పుడున్న అన్ని పార్టీలు, నేతలు విఫలం అయ్యారు. ప్రధాని మోడీ, అమిత్ షాలు తిరుగులేని నేతలుగా ఎదిరగారు. వారిని ఢీకొనే సత్తా రాహుల్, మాయావతి,మమతా బెనర్జీ, శరద్ పవార్ తదితర నేతలకు లేదన్నది సుస్పష్టం. ఈ దశలో కెసిఆర్ ఢిల్లీ రాజకీయాలను బాగా ఆకళింపు చేసుకుంటున్నారు. తెలంగాణ ఉద్యమ స్థాయి పరిస్థితులు ఇప్పుడు దేశంలో నెలకొన్నాయి. అయితే గంటకట్టేదెవ్వర్నదే ఇక్కడ ముఖ్యం. సమయం కోసం చూస్తున్న కెసిఆర్ మాత్రమే బెబ్బులిలా విజృంభించగలరు. తెలంగాణా ముఖ్యమంత్రిగా కేటిఆర్ బాధ్యతలు చేపట్టడం ఖాయం అంటూ ఇటీవల తరచుగా ప్రచారం జరిగింది. ఇదంతా కూడా కెసిఆర్ జాతీయ రాజకీయాలకు పునాగి జరగుతున్న వ్యవహారంగా చూడాలి. గత నాలుగు నెలల నుంచి ఈ ప్రచారం మరీ పెరిగింది. ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో తెరాస విజయం సాధించడంతో కాస్త దూకుడు పెంచి మరీ ఈ ప్రచారం చేస్తున్నారు. వాస్తవానికి కెసిఆర్ కూడా కేటిఆర్ విషయంలో దూకుడుగానే వెళుతున్నారు. తాను జాతీయ రాజకీయాలకు వెళ్లినా, ఇక్కడ సమర్థ నేతగా కెటిఆర్ ఉంటారన భావనలో ఉన్నారు. తాను జాతీయ రాజకీయాల్లోకి వెళ్లి పౌరసత్వ సవరణ చట్టానికి వ్యతిరేకంగా విపక్షాలను, ప్రాంతీయ పార్టీలను ఏకతాటి పైకి తీసుకురావాలని కెసిఆర్ భావిస్తున్నాట్లు తెలుస్తోంది. అప్పుడు రాష్ట్ర రాజకీయాలను కెటిఆర్‌కు అప్పగించే ఆలోచనలో ఉన్నట్లు తెఉలస్తోంది. అందుకే కెసిఆర్ చాలా జాగ్రత్తగా వ్యూహాత్మకంగా వ్యవహరిస్తున్నారు. కేటిఆర్‌కి పట్టాభిషేకం అన్నది తన జాతీయరాజకీయాల ప్రశేశంత ముడిపడి వున్న వ్యవహారంగా చూస్తున్నారు. రాజీనామా.. తెలంగాణ ఉద్యమంలో కెసిఆర్ సృష్టించిన ట్రెండ్ ఇది.. బహుశా తెలంగాణ ఉద్యమం తారాస్థాయికి తీసుకుని వెళ్లే క్రమంలో ఆయన వేసిన తొలి అడుగు ఇదే. ఆనాడు డిప్యూటి స్పీకర్‌గా ఉన్న కెసిఆర్ ఆ పదవికి, సిద్దిపేట శాసనసభ్యత్వానికి రాజీనామా చేయడం ప్రపంచ చరిత్రలో ఓ మైలురాయి. ఆయన రాజీనామా తెలంగాణ ప్రజల్లో ఉత్తేజం నింపింది. జై కెసిఆర్ అన్న నినాదాలకు బీజం వేసింది. అలా మొదలైన ఆయన రాజీనామాల పరంపర ఉద్యమ ప్రస్థానంలో అనేకమార్లు కొనసాగింది. రాజీనామా చేసినప్పుడల్లా ఆయన ఇమేజ్ మరింత పెరిగిందే తప్ప తగ్గలేదు. కేంద్రమంత్రిగా ఉండి కూడా పదవిని గడ్డిపోచతో సమానంగా విసిరి పారేశారు. పదవులను తృణప్రాయంగా వదిలేసి ప్రజల్లోకి వెళ్లడం...అన్న ట్రెండ్ కెసిఆర్‌కు మాత్రమే సాధ్యమయ్యింది. ఉప ఎన్నికల్లో విజయం సాధించడం కూడా అంతే సులువుగా సాగిపోయి ంది..... తెలంగాణలో చేపట్టిన అనేక అభివృద్ది కార్యక్రమాలు కొనసాగుతున్న వేళ కెసిఆర్ మరోమారు రాజీనామా అస్త్రం సంధించడం ఖాయంగా కనిపిస్తోంది. ఆ రాజీనామా అన్నది జాతీయ రాజకీయాలను ప్రభావితం చేసేదిగా ఉండేలా ఆయన ముహూర్తం నిర్ణయించుకునే ఉంటారు. ఆ సమయం త్వరలోనే అన్నట్లుగా రాజకీయపరిస్థితులు ఉన్నాయి. అప్పుడు కెసిఆర్ జాతీయ నేతగా వెళితే కెటిఆర్ సిఎం కావడం తథ్యంగా కనిపిస్తోంది. మా నాయకుడు కెసిఆర్ అంటూ భాతర ప్రజలు వెన్నంటి నడిచే సమయం కోసం చూస్తున్నారు.

## కేసీఆర్ రాజకీయాలపై బిజెపిలో భయం

### జాతీయ రాజకీయాల్లోకి రాకుండా విమర్శలు
### ముందస్తు అంచనాలతోనే ఎదురుదాడి వ్యూహాలు
### గులాబీశ్రేణుల్లో అనుమానాలు

హైదరాబాద్,ఫిబ్రవరి17(ఆర్ఎన్ఎ): ఎవరెన్ని విమర్శలు చేసినా లెక్కచేయని పట్టుదల కెసిఆర్‌ది. అందుకే కెసిఆర్‌ను ఎన్నికల్లో గద్దెనెక్కించి అధికార పీఠం కట్టబెట్టారు. అనేకానేక పథకాలు తెలంగాణలో పూర్తి కావాల్సి ఉంది. తొలి ఐదేళ్లపాలన సజావుగా సాగి రెండో విడతలో మరో ఏడాది కూడా పూర్తి చేసుకున్నారు. తెలంగాణ ఉద్యమంలో అందరికి అందుబాటులో ఉన్న నేతగా ఉన్న కెసిఆర్ ఎందుకనో సిఎం అయ్యాక అందరితో దూరంగా ఉంటూ వచ్చారు. ఎవరినీ దగ్గరకు రానీయకుంటా ప్రగతి భవన్‌కు మాత్రమే పరిమితం అవుతున్నారు. తనతో చనువుగా ఉన్న వారిని సైతం గేటుబయటనే పెట్టారు. ఇప్పుడు ఆయనను కలవడమంటే కష్టంగా తయారయ్యింది. ప్రగతిభవన్ అందుబాటులోకి వచ్చాక ఎవరితోనూ పెద్దగా కలవడం లేదు. పనివుండి తనంతతానుగా పిలిచిన వారే కలవాల్సిన పరిస్థితిని కల్పించారు. సామాన్యులకు అయితే కలిసే అవకాశం కూడా లేకుండా చేశారు. జర్నలిస్టులు, ఛోటామోటా లీడర్ల సంగతి సరేసరి. ఇది ఎంపిలు, ఎమ్మెల్యేలకు కూడా వర్తిస్తోంది. దీనిని సహించని వారు చాలామందే ఉన్నారు. వీరంత ఈ ఒక్క విషయంలోనే కెసిఆర్‌తో అసహనంగా ఉన్నారు. కేసీఆర్ అమలు చేస్తున్న, తలపెడు తున్న పథకాలు తెలంగాణకు మేలు చేసే విగానే ఉన్నాయి. అయితే ఈ పథకాలపై ఏకపక్ష నిర్ణయాలు, నలుగురినీ కలుపుకొని వెళ్లకపోవడం లాంటి కారణాల వల్ల పార్టీ లో అసంతృప్తులు పెరిగారు. కలుపుకోలు గుణం లేకపోవడం వల్ల వ్యతిరేక శక్తులు సంఘటితమవు తున్నాయి. ముఖ్యమంత్రి ప్రకటనలకు, అమలుకు పొంతన ఉండటం లేదని ప్రతిపక్షాలు చేస్తున్న విమర్శల ప్రభావం ప్రజలపై కనిపిస్తోంది. ప్రచార ంతో ప్రజల్లో వ్యతిరేక ఆలోచనలను కలిగిం చడంలో విపక్షాలు సఫలం అయ్యాయి. చీరల పంపిణీ, గొర్రెల పంపిణీ, చేపపిల్లల పంపిణీ అంతా కూడా పందేరంలా సాగడం కూడా ప్రజల్లో వ్యతిరేకతకు కారణం అవుతోంది. ఇవన్నీ ఒక ఎత్తయితే...అనేక పథకాలను ముందుకు తీసుకుని వెళ్లే క్రమంలో నిరంకుశ విధాలను తగ్గించుకు ంటే దేశరాజకీయాల్లో ప్రభావం చూపగ లదని వేశ్లేషకుల అంచనా. ఇకపోతే తెలం గాణలో ముఖ్యమంత్రి తీసకున్న ప్రతి నిర్ణ యాన్ని బిజెపి విమర్శిస్తూ వస్తోంది. ప్రజలు కూడా సందేహపడేలా ప్రచారం చేస్తోంది. ఎందుకంటే తెలంగాణ ఏర్పడ్డ తరవాత ఈ ఆరేళ్లలో ఏం జరిగిందన్నదే ముఖ్యం.. ఏమైనా మార్పు కనిపించిందా అన్నదే కావాలి. గతంలో జరగని అద్భు తాలు లేదా కార్యాలు ఏవైనా జరిగాయా అన్నదే కావాలి. ఒకవేళ అలా జరిగివుంటే వాటి ఆధారాంగానే తెలంగాణ ఏర్పాటు వల్ల జరిగిన కార్యాలుగా గుర్తించాలి. అందుకే కెసిఆర్ జాతీయరాజకీయాల్లో కిరాకుండా యానపై బిజెపి విమర్శలు ఎక్కుపెడుతోం దన్న భావన వస్తోంది. ఇలా ంటి ప్రమాదం ఉందనే బిజెపి పదేపదే విమర్శలకు దిగుతోందన్న భావన టిఆర్ఎస్‌లోనూ కానవస్తోంది.

## బంగారం విషయంలో గొడవ-తల్లీ కూతుళ్ల ఆత్మహత్య

ముంబయి,ఫిబ్రవరి17(ఆర్ఎన్ఎ): బంగారు ఆభరణాల విషయంలో తల్లీ, కూతుళ్ల మధ్య గొడవ ఇద్దరి ప్రాణాలు తీసింది. గొడవ జరగడంతో కూతురు ఆత్మహత్యాయత్నానికి పాల్పడడంతో తల్లి ఏడో అంతస్థుల భవనం పైనుంచి దూకి ఆత్మహత్య చేసుకుంది. ఈ సంఘటన మహారాష్ట్రలోని ఓషివర పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. దయానందర్ హనుమంత్ బంగార్‌లో నివసించే ఓ కుటుంబంలో ఓ కూతురు (32) బంగారం విషయంలో తన తల్లితో (55) గొడవకు దిగింది. దీంతో ఇద్దరు మధ్య గొడవ ఎక్కువ కావడంతో కూతురు ఫినైల్ తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. దీంతో వెంటనే తండ్రి ఆమెను స్థానిక ఆస్పత్రికి తరలించాడు. ఇదే సమయంలో తల్లి ఏడో ఎ÷-లోర్ నుంచి దూకి చనిపోయింది. వెంటనే పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



## ఉగ్ర చర్యలకు అడ్డుకట్ట

భైంసా రూరల్, ఫిబ్రవరి 17: భారత ప్రధాని నరేంద్ర మోదీ ఐదున్నర ఏళ్ల పాలనలో ఉగ్రవాద చర్యలకు పూర్తిగా అడ్డుకట్ట వేశామని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. నిర్మల్ జిల్లా భైంసా పట్టణంలో గతనెల 12న జరిగిన విధ్వంస ఘటనలో సర్వం కోల్పోయిన బాధితులను ఆయన ఆదివారం పరామర్శించి వారితో మాట్లాడారు. మోదీ పాలనలో ఏ రాష్ట్రంలో కూడా బాంబు పేలుళ్లు, ఉగ్రవాద చర్యలు చోటుచేసుకోలేదని ఆయన అన్నారు. భారత దేశంలో ప్రతి పౌరుడికి పూర్తి స్థాయి రక్షణను కేంద్ర ప్రభుత్వం అందిస్తుందని ఆయన తెలిపారు. భైంసా పట్టణంలోని కొర్వగల్లీలో చోటుచేసుకున్న ఘటన దురదృష్టకరమైందని ఆయన అన్నారు. భైంసా బాధితులకు కేంద్ర ప్రభుత్వం పూర్తిగా అండదండలు అందిస్తుందని పేర్కొన్నారు.

భైంసా పట్టణంలోని కొర్వగల్లీలో బాధితులను పరామర్శించిన అనంతరం ప్రభుత్వం విశ్రాంతి భవనంలో ఏర్పాటు చేసిన సమావేశంలో కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి కిషన్‌రెడ్డి మాట్లాడారు. ఘటన చోటుచేసుకున్న రాత్రి ఢిల్లీ నుండి తెలంగాణ రాష్ట్ర ఉన్నతాధికారులు, పోలీసు అధికారులు, తమ పార్టీ స్థానిక అధ్యక్షురాలితో అనుక్షణం మాట్లాడినట్టు ఆయన తెలిపారు. ఈ ఘటన పథకం ప్రకారం జరిగినట్టు కనిపిస్తోందని, కుట్రలో భాగస్వాములైన ప్రతి ఒక్కరికీ చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ విధ్వంస ఘటనలో సర్వం కోల్పోయిన బాధితులకు తక్షణమే సహాయ చర్యలు అందించాలని అధికారులను ఆదేశించారు. విద్యార్థులు కోల్పోయిన ధ్రువీకరణ పత్రాలు, ఇతరత్రా పత్రాలు, ఆధార్ కార్డులు, రేషన్ కార్డు వంటి అధికారులు తక్షణమే అందజేయాలని ఆదేశించారు. ఈ ఘటనలో సర్వం కోల్పోయిన బాధితులకు ఆదిలాబాద్ ఎంపీ సోయం బాపురావు, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్, నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ 5 లక్షల విరాళంతో పాటు తన ఆరు నెలల వేతనాన్ని కొర్వగల్లీ బాధితులకు అందిస్తున్నట్టు ఆయన ప్రకటించారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా పోలీసు యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ఈ ఘటనలో పోలీసులకు సైతం గాయాలు కావడం దురదృష్టకరమైన సంఘటన అని అన్నారు. స్థానికంగా బాధితులకు భరోసా కల్పించేందుకు పోలీసు వ్యవస్థ సిద్ధంగా ఉండాలని తెలిపారు. బాధితులకు సహాయ చర్యలు అందించేందుకు ఇప్పటికేయంత్రాంగం 2.33 కోట్ల రూపాయలు ప్రణాళికలు సిద్ధం చేసినందున, వాటితో పాటు అధిక నిధులు మంజూరు చేసేందుకు తనవంతు కృషి చేస్తానని బాధితులకు హామీ ఇచ్చారు. కుట్రలో భాగస్వాములైన వారిపై చర్యలు తీసుకునేందుకు ఉన్నత అధికారులు పూర్తి స్థాయిలో విచారణ చేపట్టి అమాయకులపై కేసులు కాకుండా చూడాలని అన్నారు. ఇలాంటి సంఘటన చోటుచేసుకున్నప్పటికీ భైంసా పట్టణంలో 8 మంది బీజేపీ, ఇద్దరిని ఇండిపెండెంట్‌గా గెలిపించినందుకు పట్టణ ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్టు ఆయన తెలిపారు. భైంసా పట్టణ ప్రజలు ఎలాంటి ఆందోళన చెందవద్దని, కేంద్ర ప్రభుత్వం పూర్తి స్థాయిలో ఆర్థికంగా ఆదుకుంటుందని ఆయన భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా బీజేపీ కౌన్సిలర్‌లు, న్యాయవాదులు, కొర్వగల్లీ బాధిత సంఘం ప్రతినిధులు కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డికి పలు సమస్యలతో కూడిన వినతిపత్రాలు అందజేశారు. ఈ విలేఖరుల సమావేశంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మణ్, నిజామాబాద్, కరీంనగర్, ఆదిలాబాద్ ఎంపీలు ధర్మపురి అరవింద్, బండి సంజయ్, సోయం బాపురావు, రాజ్యసభ సభ్యులు గరికపాటి మోహన్‌రావు, రామచందర్‌రావు, మాజీ మంత్రులు పెద్దిరెడ్డి, నర్సింహులు, పార్టీ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ రమాదేవితో పాటు పలువురు పాల్గొన్నారు.

## కందిరైతులకు తప్పని తిప్పలు

### గిట్టుబాటు ధరలు లేక విలవిల
### మార్కెట్లో పడిగాపులతో సమయం వృధా

యాదాద్రిభువనగిరి,ఫిబ్రవరి17(ఆర్ఎన్ఎ): కంది రైతుల కష్టాలు కొనసాగుతూనే ఉన్నాయి. ఆరుగాలం పండించిన పంటకు ఇప్పటికే గిట్టుబాటు ధర రావడానికి నానా కష్టాలు పడుతున్న అన్నదాత పంటను అమ్ముకోవ డానికీ మరిన్ని తిప్పలు పడుతున్నారు. రైతన్న కష్టాలు వర్ణనాతీతంగా ఉన్నాయి.

మార్కెట్లో అమ్మకాలకు తీసుకుని వచ్చిన కందుల కోసం కనీసంగా రెండు రోజుల పాటు పడిగాపులు పడుతున్నామని రైతులు చెప్పారు. టోకెను ఇచ్చిన వారి కందులను వెంటనే కొనుగోలు చేయడంలేదని వెల్లడించారు.

మార్కెట్లకు అధికారులు ఊహించిన దానికంటే అధికంగా కందులు రావడంతో కొనుగోళ్ల ప్రక్రియ నత్తనడకన సాగుతోంది. కొన్నింటిలో దాదాపు వారం పది రోజుల క్రితమే టోకన్లు ఇచ్చినా... టోకను ఇచ్చిన తేదీ కంటే అదనంగా నాలుగైదు రోజులు వేచి చూడాల్సిన పరిస్థితి. అన్నదాతలకు వాహనాల కిరాయిలు మీదపడి... ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరకు కాకుండా ప్రైవేటు వ్యాపారికి తక్కువకు అమ్ముకొని నష్టాలను మూట గట్టుకుంటున్నారు. దూరం నుంచి రావడంతో సరకు తీసుకువచ్చిన వాహనాలకు కిరాయి పెరుగుతుందని.. తూకం ఎప్పుడు జరుగుతుందని అధికారులను ప్రశ్నిస్తే సరైన సమాధానం చెప్పడం లేదని వాపోయారు.

ఆటోలు, ప్రైవేటు వాహనాల్లో తీసుకువచ్చిన రైతులకు సరైన సమయంలో కొనుగోళ్లు జరగకపోవడంతో అన్నదాతలు రెండుమూడు రోజుల పాటూ వేచి చూడాల్సి వస్తోంది. యాదాద్రి భువనగిరి జిల్లాలోని ఆలేరు కందుల మార్కెట్‌ది ఇదే పరిస్థితి. భువనగిరి యాదాద్రి జిల్లా అలేరులోని మార్కెట్ యార్డుకు కందులను తీసుకువచ్చాక టోకన్ ఇచ్చారు.

ఇంతవరకు కొనుగోళ్లు జరగలేదని.. దీనిపై అధికారులను అడిగితే గోనె సంచుల కొరత ఉందని.. అవి ఎప్పుడు వస్తాయో తెలపడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. ÷ుదాపు రెండు రోజుల నుంచి సరకుతో కొనుగోళ్ల కోసం ఎదురుచూస్తున్న రైతులకు అధికారులు చెబుతున్న సమాధానం ఇదే. గన్నీ బ్యాగుల కొరత వల్లే ఆలస్యం అవుతోందని అంటున్నారు. రైతులు సరకును మార్కెట్లోనే ఉంచి వరస క్రమంలో ఎదురుచూస్తున్నారు. మిగతా మార్కెట్లతో పోలిస్తే చౌటుప్పల్ మార్కెట్లో పరిస్థితి కొంత నయంగా ఉంది. ఇకపోతే సూర్యాపేటతో పాటూ జిల్లాలోని తిరుమలగిరి మార్కెట్లో కొనుగోళ్లు మందగించాయి. ఇదే అదనుగా వ్యాపారులు రైతుల దగ్గర నుంచి తక్కువ ధరకు కొనుగోలు చేస్తున్నారు. ప్రభుత్వం కొనుగోలు చేయకపోవడంతో రైతులు ప్రైవేటు వ్యాపారులకు విక్రయిస్తున్నారు. అప్పటికప్పుడు డబ్బులు ఇస్తామనే కారణంతో వ్యాపారులు రైతుల నుంచి కందులను తక్కువ ధరకు కొనుగోలు చేస్తున్నారు. ఇకపోతే మార్కెట్లో కందులు అమ్మిన రైతులకు మూడు వారాలు గడిచినా ఇప్పటివరకు డబ్బులు అందలేదు. దీనిపై సంబంధిత అధికారులను అడిగితే కొన్ని సాంకేతిక కారణాల వల్ల ఖాతాల్లో డబ్బుల జమ ఆలస్యమవుతుందని సమాధానమిస్తున్నారు.

మిరప రైతులకు దక్కని న్యాయం

దళారులతో తగ్గుతున్న ధరలు

అయినా పట్టించుకోని అధికారులు

ఖమ్మం,ఫిబ్రవరి17(ఆర్ఎన్ఎ): మిర్చి రైతులకు ఈ యేడాది కన్నీళ్లే మిగిలేలా ఉన్నాయి. ఆందోళనలను చేసినా, ధర్నాలకు దిగినా గిట్టుబాటు ధరమాత్రం దక్కడం లేదు. ఎన్నో ఆశలతో ఖమ్మం మార్కెట్ యార్డుకు మిరపను తీసుకొస్తున్న రైతులు ఇక్కడ పలుకుతున్న ధరను చూసి దిగాలు పడుతున్నారు.

గత్యంతరం లేని పరిస్థితిలో పంటకు తాము అనుకొన్న ధర రాకున్నా.. తెగనమ్ముకొని కాసులకు బదులు కన్నీళ్లు మూటగట్టుకొని ఇంటికి వెళుతున్నారు. అధిక వడ్డీలకు అప్పులు తెచ్చి సాగు చేపట్టిన రైతు పంటను విక్రయించేందుకు నానా పాట్లు పడుతున్నారు. వివిధ ప్రాంతాల నుంచి వ్యయప్రయాసలకోర్చి ఖమ్మం మార్కెట్‌యార్డుకు వచ్చిన కర్షకులకు కన్నీళ్లే మిగులుతున్నాయి. వచ్చిన దిగుబడిని విక్రయిస్తే అప్పులతోపాటు ఇతర ఖర్చులు పోను ఎంతోకొంత మిగులుతుందని ఆశపడిన రైతులకు నిరాశే ఎదురవుతోంది. మార్కెట్లో జవాబుదారీతనం లేకపోవడంతో పరిస్థితి చేయిదాటిపోతోంది. ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలతోపాటు మహబూబాబాద్, సూర్యాపేట, కృష్ణా జిల్లా నందిగామ తదితర ప్రాంతాల నుంచి రైతులు ఇక్కడికి మిరప పంటను తీసుకొస్తున్నారు. వీరు తీసుకువచ్చే సరకును దృష్టిలో ఉంచుకొని ధరను నిర్ణయిస్తున్నారు. ఈక్రమంలో వ్యాపారులు, అధికారులు కుమ్మక్కు కావడంతో రైతులను పట్టించుకొనే పరిస్థితి కనిపించడంలేదు. మిరప ధర విషయంలో కొందరు వ్యాపారులు, మరికొందరు అధికారుల జేబులు నిండుతుండగా, మార్కెట్‌కమిటీ పాలకవర్గానికి మాత్రం ఏమి చేయడంలేదన్న అపవాదును మూటగట్టుకొంటోంది. వాస్తవానికి మిరపను ట్రేడర్స్ కొనుగోలు చేస్తుంటారు. వీరికి, రైతులకు మధ్య అనుసంధానకర్తగా కమిషన్ ఏజెంట్లు ఉంటారు. రైతులు తీసుకువచ్చిన సరకును కమిషన్ ఏజెంట్లు పరిశీలించి మంచి ధర వచ్చే వరకు పలు ట్రేడర్స్‌కు చూపించాలి. ఏ ట్రేడర్ ఎక్కువ ధర చెల్లిస్తే వారికే విక్రయించేలా చూసుకోవాలి. ఒకవేళ నాణ్యత సరిగా లేకుంటే విషయం రైతుకు వివరించాలి. నాణ్యతను అనుసరించి ధర రైతుకు అందేలా చూడటం కమిషన్ ఏజెంట్ల బాధ్యత. కానీ క్షేత్రస్థాయిలో ఇలా జరగడంలేదు. ఎవరికి వారు అన్నట్లుగా ప్రవర్తిస్తున్నారు. పాలకవర్గం పూర్తిస్థాయి అవగాహనతో పలు సమీక్ష సమావేశాలు నిర్వహించినప్పటికీ పట్టించుకుంటున్న దాఖలాలులేవు.

## వడ్డీలేని రుణాలపై వడ్డీ బాదుడు

### - మహిళా సంఘాల ఆందోళన

మహబూబ్‌నగర్,ఫిబ్రవరి17(ఆర్ఎన్ఎ): ప్రభుత్వం గత ఏడాదిన్నర కాలంగా మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణం కింద వడ్డీ మాఫీని విడుదల చేయకపోవడంతో మహిళా సంఘాల సభ్యురాళ్లు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మహిళా సంఘాల సభ్యురాళ్లు బ్యాంకుల్లో తీసుకున్న అధిక రుణాలకు ప్రతి నెల 10వ తేదీ లోగానే అసలు, రూ. 100కు రూ. 1.25పై చొప్పున వడ్డీని క్రమం తప్పకుండా చెల్లిస్తూ వస్తున్నారు. వడ్డీ చెల్లించాల్సిన అవసరంలేదన్న ఉద్దేశంతో గతంలో ఎక్కువ మొత్తంలో తీసుకున్న రుణాలకు వడ్డీ కడుతుండటంతో తీవ్రంగా నష్టపోతున్నామని మహిళా సంఘాల సభ్యురాలు ఆవేదన వ్యక్తం చేస్తూ వడ్డీ మాఫీ ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్నారు. బ్యాంకులకు క్రమం తప్పకుండా అసలు, వడ్డీని చెల్లించడానికి లబ్ధిదారులు బయట వ్యక్తుల వద్ద అప్పులు చేస్తున్నారు. వీటిని అధిక వడ్డీలకు తీసుకొస్తుండటంతో మరింత నష్టపోతున్నామని చెబుతున్నారు. వాయిదాల గడువు మీరకుండా సకాలంలో రుణాలు చెల్లిస్తున్న మహిళా సంఘాలకు ప్రభుత్వం ఇచ్చే ప్రోత్సాహమే వడ్డీలేని రుణం. మహిళా సంఘాలు తీసుకున్న రుణాలకు బ్యాంకులు యథావిధిగా అసలు, వడ్డీని ప్రతినెలా ముక్కుపిండి వసూలు చేస్తున్నాయి. వీరు చెల్లించిన వడ్డీని ప్రతి మూడు నెలలకోమారు ప్రభుత్వం తిరిగి సంఘం ఖాతాల్లో జమచేయాల్సి ఉంటుంది. అయితే గత ఏడాదిన్నరగా వడ్డీ లేని రుణం బకాయిల వూసే లేకపోవడంతో మహిళా సంఘాల సభ్యురాళ్లు ఆందోళన చెందుతున్నారు. అప్పటి ప్రభుత్వం చెప్పిన ప్రకారం వట్టి మాటే అవుతుండగా.. వడ్డీ చెల్లించాల్సిన అవసరం లేదంటూ ఎక్కువ మొత్తంలో తీసుకున్న రుణాలకు వడ్డీని చెల్లిస్తూ నష్టపోతున్నామని జిల్లాలోని మహిళా సంఘాల సభ్యురాళు వాపోతున్నారు.

## కబ్జా కోరల్లో శిఖం భూములు

### -అక్రమార్కులకు అండగా స్థానిక నేతలు?

మెదక్,ఫిబ్రవరి17(ఆర్ఎన్ఎ): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మిషన్ కాకతీయ పథకాన్ని ప్రతిష్ఠాత్మకంగా చేపట్టింది. రూ.వేల కోట్లు ఖర్చు చేసి జిల్లాలో వందలాది వనరుల బాగుకు మరమ్మతులు చేపట్టిందివందల ఏళ్ల క్రితం కాకతీయ రాజులు, ఇతరులు నిర్మించిన గొలుసుకట్టు చెరువులు, కుంటలు ప్రస్తుతం శిథిలావస్థకు చేరుకున్నాయి. ముఖ్యంగా తెలంగాణ ప్రాంతంలో పంటలకు సాగునీరు అందించే జలవనరుల్లో చెరువులు, కుంటలదే ముఖ్య పాత్ర. వీటిని పునరుద్ధరించాలని నిర్ణయించినా వాటి పరిధిలోని శిఖం భూములను మాత్రం రక్షించకపోవడం గమనార్హం. సర్వే చేసి కబ్జాకు గురికాకుండా శిఖం చుట్టూ కందకాలు తవ్విస్తాం, మొక్కలు నాటిస్తామని ఇచ్చిన హామీలన్నీ మాటలకే పరిమితమయ్యాయి. ఎక్కడా కందకాల తవ్వకం పనులు ప్రారంభం కాలేదు. పలుచోట్ల భూములు ఆక్రమణలో ఉన్నాయి. ఇక్కడ ఎలాంటి ఎఫ్‌టీఎల్, కందకాలు ఏర్పాటు చేయలేదు. చెరువు నిండినప్పుడు పొలాలు నీట మునిగాయి. ఏడు చెరువులకు సంబంధించి సర్వే చేసినా కందకాలు ఏర్పాటు చేయలేదు. దీంతో అక్రమార్కులు శిఖం భూములను యథేచ్ఛగా కబ్జా చేస్తున్నారు. చెరువు శిఖంను రక్షించకపోవడంతో అక్రమార్కులు ఆయా భూముల్లోనే సాగు పనులు చేపడుతున్నారు. రెవెన్యూ శాఖ శిఖంను సర్వే చేసి గాలికి వదిలేసింది. ఎక్కడా కనీసం హద్దులు కూడా ఏర్పాటు చేయలేదు. వెల్దుర్తి, రామాయంపేటల్లో ఎక్కడా శిఖం భూములకు హద్దులు పాతకపోవడం గమనార్హం. వాటిని సర్వే చేసినప్పుడు ఏర్పాటు చేసిన జెండాలను కూడా తొలగించేశారు. కందకాలు తవ్వడానికి నిధుల మంజూరు లేదని అధికారులు చెబుతున్నారు. దీంతో శిఖం భూములు కబ్జాకు గురవుతున్నాయి. హరితహారంలో భాగంగా ఉప సభాపతి పద్మాదేవేందర్‌రెడ్డి పొండా చెరువును సందర్శించిన సందర్భంగా శిఖం భూములు కబ్జాకు గురికాకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అయితే ఆ దిశగా ఎలాంటి చర్యలు చేపట్టకపోవడం గమనార్హం. హత్నూర మండలంలో మిషన్ కాకతీయ కింద పునరుద్ధరణ పనులు చేపట్టారు. అయితే కేవలం అయిదు చెరువుల శిఖం భూములను మాత్రమే గుర్తించారు. కాగా ఎక్కడా హద్దులను ఏర్పాటు చేయడం, కందకాలు తవ్వకం చేపట్టకపోవడం గమనార్హం. దీంతో అక్రమార్కులు శిఖం భూములను కబ్జా చేస్తున్నారు.

## శరవేగంగా మిషన్ భగీరథ పనులు

### కొనసాగుతున్న పైపులైన్ పనుల నిర్మాణం

కామారెడ్డి,ఫిబ్రవరి17(ఆర్ఎన్ఎ): తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలనే బృహత్తర లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం మిషన్ భగీరథ పథకం అమలు కోసం పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. ఈసారి

భారీ వర్షాలు కురవడంతో భూగర్భ జలాల మట్టం పెరిగి బోరు మోటార్లు బాగానే పనిచేస్తున్నాయి. ఓవైపు తాగునీటి సమస్యలు అంతగా లేకపోవడం, మరోవైపు భగీరథ యత్నంగా పనులు కొనసాగడం ప్రజల్లో ఆశలు రేకెత్తిస్తున్నాయి.సింగూరు ప్రాజెక్టు నుంచి జుక్కల్ నియోజకవర్గానికి తాగునీరందేలా పైపులైను పనులు, అక్కడక్కడా ప్రధాన నీటి ట్యాంకుల నిర్మాణ పనులు కొనసాగుతున్నాయి. అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ పనుల్లో నాణ్యత పాటించేలా చర్యలు తీసుకుంటున్నారు. మిషన్ భగీరథ పథకంలో భాగంగా ప్రతి మనిషికీ వంద లీటర్ల నీరు చొప్పున తాగునీరు అందించేందుకు ఆయా గ్రామాల పరిధిలో నిర్మించేందుకు జుక్కల్ మండలానికి 36 నీటి ట్యాంకులు మంజూరైనట్లు ఆర్‌డబ్ల్యుఎస్ అధికారులు చెబుతున్నారు. గత రెండేళ్లుగా వర్షాలు కురవక తీవ్ర తాగునీటి సమస్యలు తలెత్తాయి. సింగూరు ప్రాజెక్టు నుంచి తాగునీరు అందించేందుకు రూ.1300 కోట్ల అంచనా విలువతో గ్రిడ్-13 సింగూరు-

జుక్కల్ పేరుతో పనులు కొనసాగుతున్నాయి. దీంట్లో జుక్కల్, బాన్సువాడ, బోధన్, ఎల్లారెడ్డి నాలుగు నియోజకవర్గాల్లోని 16 మండలాలు, 785 గ్రామాలకు తాగునీరు అందించనున్నారు. మొదటగా పైపులైను పనులతో పాటు ఓవర్‌హెడ్ ట్యాంకులను నిర్మిస్తున్నారు. దీంతో పాటు గ్రౌండ్ లెవెల్ నీటి ట్యాంకులు, ఆపై సంపులను ఏర్పాటు చేస్తున్నారు. సింగూరు నుంచి పుల్కల్ మండలం పెద్దిరెడ్డిపేట్ వద్ద శుద్ధి నీటి సంపును ఏర్పాటు చేస్తున్నారు. అక్కడి నుంచి అందోల్ మండలం తద్మానూర్‌లోని ఓవర్‌హెడ్ ట్యాంకుకు నీరు చేరుతుంది. ఈ సంప్ నుంచి పంపుల ద్వారా నేరుగా నిజాంసాగర్ మండలం నర్సింగ్‌రావుపల్లి చౌరస్తా వచ్చి అక్కడి నుంచి పిట్లం, చిన్నకొడప్‌గల్, పెద్దకొడప్‌గల్ మీదుగా జుక్కల్ చౌరస్తా, జుక్కల్ నియోజకవర్గ ప్రజలకు తాగునీరు అందించేలా పనులు చేపడుతున్నారు. నిజాంసాగర్ మండలం బొగ్గు గుడిసె నుంచి అటు ఎల్లారెడ్డి, ఇటు బాన్సువాడ నియోజవర్గాల ప్రజలకు నీటి సరఫరా చేయనున్నారు. ఇందుకు అనగుణంగా ఖండేబల్లూర్ గుట్ట, మైలార్‌గుట్టలపై, దోసుపల్లి వద్ద ట్యాంకుల నిర్మాణ పనులు కొనసాగుతున్నాయి.

--------------

# కేంద్రంతో కలిసి పనిచేస్తా



న్యూఢిల్లీ, ఫిబ్రవరి 17: 'ఈ విజయం నాది కాదు.. మీదే. మీరంతా నా కుటుంబం. మీ బిడ్డగా మూడోసారి ఢిల్లీ సీఎంగా బాధ్యతలు చేపట్టాను' అని ఆమ్ ఆద్మీ పార్టీ అధినేత అరవింద్ కేజ్రీవాల్ అన్నారు. ఆదివారం రామ్‌లీలా మైదానంలో మూడోసారి సీఎంగా ప్రమాణ స్వీకారం చేసిన అనంతరం 20 నిమిషాలపాటు బహిరంగ సభలో మాట్లాడిన కేజ్రీవాల్ ఢిల్లీలో సజావుగా పాలన సాగించడం కోసం కేంద్ర ప్రభుత్వంతో కలిసి పనిచేస్తామని ప్రకటించారు. దేశ రాజధానిలో పాలన సజావుగా సాగేందుకు ప్రధాని నరేంద్ర మోదీ ఆశీస్సులు కోరుతున్నానని అన్నారు. అలాగే ఢిల్లీని నెంబర్ వన్ నగరంగా తీర్చిదిద్దేందుకు బీజేపీ సారథ్యంలోని కేంద్ర ప్రభుత్వంతో కలిసి పనిచేయాలని అనుకుంటున్నట్టు తెలిపారు. తనను తాను ఢిల్లీ బిడ్డగా, ప్రజలందరి ముద్దుబిడ్డగా కేజ్రీవాల్ ఈ సందర్భంగా అభివర్ణించుతకున్నారు.

అసెంబ్లీ ఎన్నికల్లో ఎవరు ఏ పార్టీకి ఓటేసినా ఢిల్లీ ప్రజలందరి కోసం తాను సీఎంగా కృషి చేస్తానని అన్నారు. దేశ రాజధానిలోని రెండు కోట్ల మంది ప్రజలు తన కుటుంబమేనని తెలిపారు. అలాగే, ప్రతిపక్ష కాంగ్రెస్, బీజేపీల సహకారాన్ని కూడా కోరిన కేజ్రీవాల్ 'ఎన్నికల సమయంలో నాపై ఈ పార్టీలు చేసిన విమర్శలకు సంబంధించి వాటిని క్షమించాను' అని అన్నారు. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల ప్రచారాన్ని అత్యంత తీవ్రంగా చేపట్టిన బీజేపీ కేజ్రీవాల్‌పై అదే స్థాయిలో విరుచుకుపడిన విషయం తెలిసిందే. ఒకదశలో కేంద్ర మంత్రి అనురాగ్ ఠాకూర్, పార్లమెంటు సభ్యుడు ప్రవీష్ వర్మల ప్రచారంపై ఎన్నికల కమిషన్ నిషేధాన్ని విధించాల్సి వచ్చింది. తన ప్రమాణ స్వీకారానికి రావాల్సిందిగా ప్రధాని మోదీని కేజ్రీవాల్ ఆహ్వానించినప్పటికీ వారణాసి కార్యక్రమాల కారణంగా రాలేకపోయారు. దాదాపు 20 నిమిషాలపాటు ప్రజలను ఉద్దేశించి మాట్లాడిన కేజ్రీవాల్ '?ఢల్లీకి పరిమితం చేసే విధంగానే ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని రూపొందించాం. అందుకే ఇతర రాష్ట్రాల ముఖ్యమంత్రులు, పార్టీల నేతలను ఆహ్వానించలేదు' అని తెలిపారు. తన పాలనలో ఎవరి పట్ల ఎలాంటి వివక్ష లేదని, అందరి అభివృద్ధి కోసం తాను కృషి చేశానని కేజ్రీవాల్ తెలిపారు. గత ఐదేళుగా ఢిల్లీని అత్యంత వేగవంతమైన నగరంగా తీర్చిదిద్దామని, రానున్న ఐదేళ్లలో దీనిని మరింత ముందుకు తీసుకువెళ్తామని అన్నారు.

గత ఐదేళ్లుగా రాష్ట్ర ప్రజలకు తమ ప్రభుత్వం కల్పించిన ఉచిత సౌకర్యాల గురించి ఆయన ప్రస్తావించారు. ఆరోగ్యం, విద్య వంటి వౌలిక అవసరాల విషయంలోనూప్రజలపై చార్జీలు వసూలు చేయడం సిగ్గుచేటని అన్నారు. 'కేజ్రీవాల్ ప్రతీది ఉచితంగా ఇచ్చేస్తున్నాడని విమర్శలు వస్తున్నాయి. ఈ సృష్టిలో ప్రతి విలువైన వస్తువు ఉచితంగా లభించేదే. తల్లి ప్రేమ, తండ్రి ఆశీస్సులు. కేజ్రీవాల్ ప్రజలను ప్రేమిస్తాడు. ఉచితంగానే ఆ ప్రేమను పంచుతాడు' అని అన్నారు. దేశ రాజకీయాల్లో ఓ పరివర్తనకు నాంది పలుకుతూ ఢిల్లీ ప్రజలు తీర్పునిచ్చారని కేజ్రీవాల్ అన్నారు. ఈ కొత్త శకం రాజకీయాల ప్రభావం ప్రపంచవ్యాప్తంగా ఉంటుందని తెలిపారు. గత ఐదేళ్లలో ఢిల్లీ అభివృద్ధికి వివిధ రకాలుగా కృషి చేసిన 50 మంది ప్రత్యేక అతిథులుగా రామ్‌లీలా మైదాన్ వేదికను అలంకరించారు. ఇదిలావుండగా కేజ్రీవాల్ కేబినెట్‌లో మంత్రులుగా సిసోడియా, సత్యేంద్ర జైన్, ఇమ్రాన్ హుస్సేన్, రాజేంద్ర పాల్, కైలాష్ గెహ్లాట్, గోపాల్ రాయ్ ప్రమాణ స్వీకారం చేశారు. మొత్తం 70 స్థానాలు కలిగిన అసెంబ్లీలో 62 సీట్లను ఆమ్ ఆద్మీ పార్టీ గెలుచుకుంది. బీజేపీకి 8 స్థానాలు లభించాయి.

# నగరంలో చెత్త సమస్యపైనే ప్రధాన దృష్టి

### ఉధృత ప్రచారంతో ప్రజల్లో చైతన్యం

### దుర్వాసన లేకుండా తరలించే యత్నాలు

హైదరాబాద్,ఫిబ్రవరి17(ఆర్ఎన్ఎ): నగరంలో చెత్త సమస్యను పరిష్కరించే మార్గాలను ముమ్మరం చేశారు. పట్టణ ప్రణాళికలో భాగంగా చెత్త ఏరివేతను ప్రధాన సమస్యగా గుర్తించనున్నారు. వీధులను పరిశుభ్రంగా ఉంచడంపై ప్రధాన దృష్టి సారించనున్నారు. ఈ చెత్తను తరలించి సేంద్రియ ఎరువుగా మారిస్తే డబ్బుతో పాటు సమస్యా ఉండదని అటు మున్సిపల్ మంత్రి కెటిఆర్, ఇటు మేయర్ బొంతు రామ్మోహన్ అభిప్రాయపడుతున్నారు. ఇదో సమస్యగా మారడంతో తడిపొడి చెత్త వేరు చేసే నిర్ణయం తీసుకుని అమలు చేయిస్తున్నారు. అయినా నగర ప్రజల్లో అవగాహన కొరవడింది. అయిదు చోట్ల నిర్మాణ వ్యర్థాల నిర్వహణ ప్లాంట్లను ఏర్పాటు చేస్తున్నామని మేయర్ బొంతు రామ్మోహన్ తెలిపారు. నగరంలో వచ్చే ఈ తరహా వ్యర్థాలన్నింటినీ అక్కడికి తరలిస్తారు. ఏడాది పాలనలో ప్రజల కష్టాలను తీర్చేందుకు అన్నివిధాలా ప్రయత్నించామన్నారు. మౌలిక సౌకర్యాల కల్పనకు పెద్దఎత్తున అభివృద్ధి పనులు చేపట్టామని... వాటి ఫలాలను గ్రేటర్‌వాసులు త్వరలోనే ఆస్వాదిస్తారన్నారు. చార్మినార్ పాదచారుల ప్రాజెక్టును చేపట్టి ఆ ప్రాంతంలో కొత్త గా నిర్మాణాలకు ఆస్కారం లేకుండా నిర్ణయం తీసుకున్నారు. దానిని హెరిటేజ్ జోన్‌గా ప్రకటించి రహదారులు, మౌలిక సౌకర్యాలను మెరుగుపరుస్తున్నారు. ఖాళీ స్థలాలపై పన్ను వేసే ప్రతిపాదన కూడా ఉందని మేయర్ తెలిపారు. మెట్రోపనులు జరుగుతున్న ప్రాంతాల్లో త్వరగా వీధిదీపాలు ఏర్పాటు చేస్తామని రామ్మోహన్ అన్నారు. కాలనీవాసులు, సంక్షేమ సంఘాలు నగర అభివృద్ధికి కృషి చేయాలన్నారు. నాలాలు, అక్రమ నిర్మాణాలు, చెరువుల కబ్జాలు, రహదారి మరమ్మతులపై చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ఇకపోతే రోడ్లపై చెత్త పడకుండా, దుర్వాసన రాకుండా కంటెయినర్లలో తరలించేందుకు జీహెచ్‌ఎంసీ ఏర్పాట్లు చేస్తోంది. ముందుగా రెండు ప్రాంతాల్లో వచ్చే వారంరోజుల్లోనే ప్రయోగాత్మకంగా ప్రారంభిస్తారు. కంటెయినర్లను ఏర్పాటుచేసేందుకు ఇప్పటికే 95 స్థలాలను ఎంపిక చేశారు. దశలవారీగా 95 ప్రాంతాల్లో వీటిని ఏర్పాటు చేస్తారు. అనంతరం 150 ప్రాంతాలకు విస్తరించే ప్రతిపాదన ఉంది. చెత్తను ఓపెన్ టిప్పర్లలో కాకుండా పూర్తిగా మూసివున్న వాహనాల్లోనే తరలించాల్సి ఉంది. అంటే, ఎక్కడా వ్యర్థాల ద్వారా దుర్వాసన రావడంకానీ, వ్యర్థాలు రోడ్డుపై పడడం కానీ జరగ కూడదు. ఈ నేపథ్యంలో తాజాగా జీహెచ్‌ఎంసీ అధికారులు ఈ నిబంధనల అమలుకు పూనుకున్నారు. ఇందులో భాగంగా కంటెయినర్ల ద్వారా చెత్తను డంపింగ్‌యార్డు కు రవాణాచేయాలని నిర్ణయించారు. ముందుగా రెండు ప్రాంతాల్లో ప్రయోగాత్మకంగా వచ్చే వారం ప్రారంభించేలా సన్నాహాలు చేస్తున్నారు. ప్రస్తుతం ఢిల్లీ మున్సిపల్ కార్పొరేషన్ ఈతరహా కంటెయినర్లను ఉపయోగిస్తోంది. వీటి సామర్థ్యం 12 నుంచి 14 టన్నుల వర కూ ఉంటుంది. ఇంటింటి చెత్త సేకరించే ఆటో టిప్పర్లు ఇళ్లను సేకరించిన చెత్తను ఈ కంటెయినర్లలో వేస్తాయి. కంప్యాక్టింగ్ వ్యవస్థతో కూడిన ఈ కంటెయినర్లు నిండిన అనంతరం వాహనం ద్వారా దాన్ని లాక్కొని వెళ్లి, ఆ ప్రదేశంలో మరో ఖాళీ కంటెయినర్‌ను ఏర్పాటు చేస్తారు. వీటి తయారీకి సమయం పడుతుందని, వారానికి రెండు చొప్పున తయారవుతాయని కమిషనర్ లోకేశ్‌కుమార్ తెలిపారు. మున్సిపల్ సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ ప్రాజక్టును రాంకీ ఎన్విరో సంస్థకు అప్పగించినందున కంటెయినర్ల ఏర్పాటు, తరలింపు పనులు వారి ఆధ్వర్యంలోనే కొనసాగుతాయని తెలిపారు. ప్రస్తుతం ఆటో టిప్పర్ల ద్వారా సేకరిస్తున్న చెత్తను ట్రాన్స్‌ఫర్ స్టేషన్లకు తరలించి అక్కడినుంచి పెద్ద టిప్పర్లలో దాన్ని డంపింగ్‌యార్డుకు తరలిస్తున్నారు. కాగా, కంటెయినర్లు వస్తే నేరుగా వాటిని లాక్కొని డంపింగ్‌యార్డుకు చేర్చే అవకాశం కలుగుతుంది. దీనివల్ల చెత్త ట్రాన్స్‌ఫర్ స్టేషన్ల చుట్టూ కాలుష్యం ఉండదని భావిస్తున్నారు.

# పులులకు వేటగాళ్లతో ప్రమాదం

### పలుప్రాంతాల్లో సంచరిస్తున్న పులులు

### పులి సంచారంపై సమీప గ్రామాల ప్రజల్లో భయం

ఆదిలాబాద్,ఫిబ్రవరి17(ఆర్ఎన్ఎ): అడవిలో సంచరిస్తున్న పులి గ్రామాల సమీపంలోకి వస్తుండటంతో పులికి ప్రమాదం పొంచి ఉంది. వేటగాళ్లు వన్యప్రాణుల కోసం విద్యుత్ తీగలు అమరుస్తుండడంతో అటవీ అధికారులు ఆందోళన చెందుతున్నారు. వేటను సంపూర్ణంగా నిలిపివేయకుంటే పులికి ప్రమాదం ఉంది. ఇప్పుడు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో మళ్లీ పులి కదలికలు మొదలయ్యాయి.

ప్రశాంతంగా ఉన్న పల్లె వాసులు పులి సంచరిస్తుందన్న సమాచారంతో భయాందోళనలకు లోనవుతున్నారు. భీంపూర్ మండలం లోని ఇందూర్‌పల్లి, తాంసి(కె) గ్రామాలతో పాటు మంచిర్యాల జిల్లా కోటపల్లి మండలంలో కూడా పులి కదలికలు మొదలయ్యాయి. పులి సంచరిస్తుందన్న సమాచారంతో అటవీ శాఖ అధికారులు అప్రమత్త మయ్యారు. గ్రామస్తులు సాయంత్రం త్వరగా ఇంటికి చేరుకోవాలని, రాత్రిళ్లు పొలాల వద్ద నిద్రించొద్దని సూచిస్తున్నారు. పశువులను ఎవరూ కూడా పొలాల వద్ద ఉంచకూడదంటున్నారు. వేటగాళ్ల నుంచి పులిని కాపాడేందుకు అటవీ అధికారులు నానా తంటాలు పడుతున్నారు. ఎప్పుడేం జరుగుతుందోనని గాబరా పడుతున్నారు. అలాగే కోటపల్లి మండలంలోని అటవీ ప్రాంతంలో మళ్లీ పులి కదలికలు మొదలయ్యాయి. పులి ఈసారి ఒక అడుగు ముందుకేసి పశువుల కాపరిపై దాడి చేసి గాయపర్చిన ఘటన కోటపల్లి మండలం లోని నక్కలపల్లి గ్రామ అటవీప్రాంతంలో చోటు చేసుకుంది. బమన్‌పల్లి గ్రామానికి చెందిన కుర్మా వెంకటయ్య అటవీప్రాంతంలో పశువులను మేపడానికి వెళ్లాడు. పశువులపై ఒక్కసారిగా పులి దాడి చేయబోయే క్రమంలో ప్రతిఘటించడంతో కాపరి కాలుపై పంజా విసిరింది. దీంతో అతనికి కాలికి పెద్ద గాయమైంది. వెంటనే వెంకటయ్య పులిని దగ్గరలోని కట్టలతో బెదిరించినట్లు చేయడంతో పులి అక్కడినుంచి వెళ్లిపోయింది. గ్రామసమీపంలోకి వచ్చి అరుపులు పెట్టడంతో గ్రామస్తులు వచ్చి ప్రథమచికిత్స నిర్వహించి ఫారెస్టు అధికారులకు సమాచారం అందించారు. అటవీ అధికారులు సంఘటన స్థలాన్ని పరిశీలించగా పులి పాదముద్రలను గుర్తించి ప్లగ్‌మార్క్ చేసి దాడిచేసింది ఏ1 పులిగా గుర్తించారు. బాధితుడిని మెరుగైన వైద్యంకోసం చెన్నూర్ అస్పత్రికి తరలించారు. గత డిసెంబర్‌లో పంగిడిసోమారం అటవీప్రాంతంలో ఏడు ఆవులపై దాడి చేసి హతమార్చిన పులి మళ్లీ కాపరిపై దాడిచేయడంతో గ్రామస్తులు, భయాందోళనలు చెందుతున్నారు. బీంపూర్ మండలంలోని ఇందూర్‌పల్లి, తాంసి(కె) గ్రామాల సమీపంలోని అటవీ ప్రాంతంలో పులి శుక్రవారం పశువులపై దాడి చేసి హతమార్చింది. తాంసి(కె), ఇందూర్‌పల్లి గ్రామాల సమీపంలో అటవీ ప్రాంతంలో అధికారులు పులి సంచరిస్తున్నట్లు ఆనవాళ్లను గుర్తించారు.

ఆదిలాబాద్ డివిజన్ అటవీ శాఖ అధికారి అప్పయ్య అటవీ సిబ్బందితో కలిసి తాంసి(కె) గ్రామ సమీపంలోని అటవీ ప్రాంతంతో పాటు, పెన్‌గంగ పరివాహక ప్రాంతాలను పరిశీలించారు. ప్రస్తుతం భీంపూర్ మండలంలోని తాంసి(కె), ఇందూర్‌పల్లి వద్ద పులి సంచరిస్తున్నట్లు సీసీ కెమెరాల్లో కదలికలు కనిపించాయని తెలిపారు. పక్కన ఉన్న మహారాష్ట్ర తిప్పేశ్వర్ అభయారణ్యం నుంచి పులులు వలస వచ్చే అవకాశం ఉందని తెలిపారు. గతేడాది డిసెంబర్‌లో పంగిడిసోమారం అటవీప్రాంతంలో ఏడు ఆవులపై దాడి చేసి చంపిన పులి మళ్లీ చాలా రోజుల తర్వాత కోటపల్లి మండలంలో సోమవారం ఉదయం సమయంలో రోడ్డు దాటినట్లుగా స్థానికులు చెబుతున్నారు. చెన్నూర్ నుంచి కోటపల్లకి ఆటోలో వస్తున్న ఉపాధ్యాయులకు పులి రోడ్డు దాటుతూ కంటపడటంతో వారు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. పులి కళ్ల ముందే రోడ్డు దాటి వెళ్లడంతో ఉపాధ్యాయులకు ఏం చేయాలో తోచలేదు. వెంటనే ఈ విషయాన్ని అటవీ అధికారులకు సమాచారం అందించగా పులి రోడ్డు దాటిన ప్రదేశాన్ని అటవీ అధికారులు సందర్శించారు. కాగా కోటపల్లి అడవిలో సంచరిస్తూ ఉపాధ్యాయుల కంట పడిన పులి కే4 గా భావిస్తున్నారు. కోటపల్లి, చెన్నూర్ బీట్ పరిధిలోని సంకారం అటవీప్రాంతంలో పాటి మడుగు సమీపంలో పులి లేగదూడపై దాడి చేయడంతో బాధితుడు ఫారెస్టు అధికారులకు సమాచారం అందించాడు. కోటపల్లి, చెన్నూర్ ఫారెస్టు డివిజన్ పరిధిలో ఏ1, సీ1 పులులు ఎక్కడ కూడా ఇప్పటి వరకు కనిపించకపోవడంతో అధికారులు టెన్షన్ పడుతున్నారు. కేవలం కే4 మాత్రమే సీసీ కెమెరాల కంట పడుతోంది. కానీ మిగతా పులులు ఇప్పటి వరకు ఎక్కడా కనిపించడం లేదని ఉన్నతాధికారులకు వివరించినట్లు సమాచారం.

## రేణుకుంట్లకు కళాత్మ బిరుదు ప్రదానం

సిద్దిపేట,ఫిబ్రవరి17(ఆర్ఎన్ఎ): మంచిర్యాల ఎంపీడీఓ కార్యాలయంలో జరిగిన జాతీయ బహుభాషా కవి సమ్మేళనంలో చేర్యాల మండల పరిధిలోని గుర్జకుంట పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడిగా విధులు నిర్వహిస్తున్న రేణుకుంట్ల మురళికి 'కళాత్మ' బిరుదుతో పాటు పురస్కారాన్ని అందించారు. కవి, గాయకుడిగా పలు రాష్ట్రాల్లో ప్రదర్శనలు ఇచ్చి రాష్ట్ర, జాతీయ అవార్డులు గ్రహించి మాతృభాష పరిరక్షణకు కట్టుబడి తనకలం, గళంతో అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిన మురళి ఇటీవల జరిగిన మాతృభాష దినోత్సవం సందర్భంగా నిర్వహించిన కవి సమ్మేళనంలో 'మన భాష-శ్వాస' కవితను ఆలపించినందుకు అభినందిస్తూ 'కళాత్మ బిరుదు' 'భాషాశ్రీ' పురస్కారంతో మంచిర్యాల రచయితల సంఘం అధ్యక్షుడు బొడ్డు మహేందర్, తెలంగాణ భాష-యాస గ్రంథ రచయిత, మంజీరా సాహితీవేత్త రాజారెడ్డి చేతుల మీదుగా షీల్డ్‌ను బహుకరించి ప్రశంసా పత్రంతో ఘనంగా సన్మానించారు. సన్మానం పొందిన మురళిని స్థానిక కవులు, ప్రముఖులు అభినందించారు.

## సుప్రీంకోర్టు మందలింపుతో దిగివచ్చిన ఎయిర్‌టెల్

### -పదివేల కోట్లు కేంద్రానికి చెల్లింపు

న్యూఢిల్లీ,ఫిబ్రవరి17(ఆర్ఎన్ఎ): సుప్రీంకోర్టు మందలింపు, ప్రభుత్వ డెడ్‌లైన్ల నేపథ్యంలో మొబైల్ దిగ్గజం భారతి ఎయిర్‌టెల్ ప్రభుత్వానికి బకాయిపడిన రూ 10,000 కోట్లను టెలికాం శాఖకు చెల్లించినట్టు వెల్లడించింది. స్వయం మదింపు కసరత్తు పూర్తయిన తర్వాత మిగిలిన బకాయిల చెల్లింపు పూర్తిచేస్తామని కంపెనీ వెల్లడించింది. భారతి ఎయిర్‌టెల్, భారతి హెక్సాకామ్, టెలినార్‌ల తరపున మొత్తం రూ 10,000 కోట్లు చెల్లించామని కంపెనీ ఓ ప్రకటనలో పేర్కొంది. తాము స్వయం మదింపు కసరత్తు చేపట్టామని, అది ముగిసిన మీదట సుప్రీంకోర్టులో తదుపరి విచారణ గడువులోగా మిగిలిన బకాయిల చెల్లింపును చేపడ తామని స్పష్టం చేసింది. పాత బకాయిలను తక్షణమే చెల్లించాలని టెలికాం శాఖ భారతి ఎయిర్‌టెల్, వొడాఫోన్ ఐడియా సహా టెలికాం కంపెనీలను కోరుతూ ఈనెల 14న ఉత్తర్వులు జారీ చేసింది. టెలికాం శాఖ ఆదేశాలకు బదులిచ్చిన ఎయిర్‌టెల్ తాము ఫిబ్రవరి 20లోగా రూ 10,000 కోట్లు చెల్లిస్తామని, మార్చి 17లోగా మిగిలిన మొత్తం చెల్లిస్తామని పేర్కొంది. ఇక లైసెన్స్ ఫీజు, స్పెక్ట్రం÷-ర వాడకం చార్జీలు సహా భారతి ఎయిర్‌టెల్ ప్రభుత్వానికి రూ 35,586 కోట్లు బకాయిపడింది.

## సీఎం కేసీఆర్‌కు ఏపీ సీఎం జగన్ జన్మదిన శుభాకాంక్షలు

హైదరాబాద్, ఫిబ్రవరి 17: తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్‌కు ఆంధ్రప్రదేశ్ సీఎం జగన్మోహన్ రెడ్డి జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ ట్వీట్ చేశారు. కేసీఆర్‌కు దేవుని ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని, చిరకాలం ఆయురారోగ్యాలతో, ప్రజాసేవలో కొనసాగాలని జగన్ ఆకాంక్షించారు. వైసీపీ నాయకుడు విజయసాయిరెడ్డి కూడా సీఎం కేసీఆర్ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## టాంజానియాలో సీఎం కేసీఆర్ 'హరిత' జన్మదిన వేడుకలు



టాంజానికా, ఫిబ్రవరి 17:తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలను ఆదివారం టిఆర్ఎస్ ఎన్ఆర్ఐ టాంజానియా అధ్యక్షుడు వంగ నర్సింహారెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి మిఠాయిలు పంచారు. ఈ సందర్భంగా సలేషన్ ఆర్మీలోని అనాథ పిల్లలకు పండ్లు, నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. ప్రజల ఆకాంక్ష మేరకు పలు సంక్షేమ పథకాలను ప్రవేశపెడుతూ దేశంలోనే తెలంగాణ రాష్ట్రాన్ని ప్రగతి పథంలో పయనించేలా ముఖ్యమంత్రి కేసీఆర్ అహర్నిశలు కష్టపడి పని చేస్తున్నారని కొనియాడారు. దేశంలోనే అత్యున్నతమైన ముఖ్యమంత్రి గా కెసిఆర్ పేరుపొందారని టిఆర్ఎస్ ఎన్ఆర్ఐ అధ్యక్షుడు వంగ నర్సింహారెడ్డి అన్నారు. సీఎం కేసీఆర్ హయాంలోనే బంగారు తెలంగాణ సాధ్యమన్నారు. అంతకుముందు రాష్ట్ర మంత్రి కేటీఆర్ పిలుపు మేరకు..టిఆర్ఎస్ ఎన్ఆర్ఐ కో ఆర్డినేటర్ మహేష్ బిగాలసూచనలతో ముఖ్యమంత్రి జన్మదినం పురస్కరించుకొని మొక్కలు నాటి నీరు పోశారు. టిఆర్ఎస్ ఎన్ఆర్ఐ టాంజానియా ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ప్రవీణ్ చంద్ర, కొత్త సంతోష్ రెడ్డి, కుశలవ్ రెడ్డి, సిరిపురం శ్రీనివాస్, కల్లోగి సైదులు, భాస్కర్ యాదవ్, సత్తు ప్రణీత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నల్లగొండలో 2కె రన్ నిర్వహణ

నల్గొండ,ఫిబ్రవరి17(ఆర్ఎన్ఎ): ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదినం సందర్భంగా జిల్లాలో టీఆర్ఎస్‌వీ ఆధ్వర్యంలో 2కె రన్ నిర్వహించారు. సోమవారం ఉదయం ఎన్జీ కాలేజ్ మైదానం నుంచి 2కె రన్‌ను స్థానిక ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ మందాడి సైదిరెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. కేసీఆర్ లాంగ్ లివ్ అంటూ నినాదాలు చేస్తూ 2కె రన్ ముందుకు సాగింది. అనంతరం కేక్ కట్ చేశారు. తదుపరి మొక్కలు నాటి ప్రోత్సహించారు.

## శ్రీశైలానికి ప్రత్యేక బస్సులు

హైదరాబాద్,ఫిబ్రవరి17(ఆర్ఎన్ఎ): మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా శ్రీశైలం పుణ్యక్షేత్రానికి ప్రత్యేక బస్సులు నడపనున్నట్లు పికెట్ డిపో మేనేజర్ ప్రణీత్ వెల్లడించారు. మంగళవారం నుంచి ఈ నెల 23 వరకు జేబీఎస్ నుంచి శ్రీశైలానికి ప్రత్యేక బస్సులు నడవనున్నాయి. ప్రతి 20 నిమిషాలకు ఒక ప్రత్యేక బస్సు అందుబాటులో ఉండేలా ఏర్పాట్లు చేసినట్లు డిపో మేనేజర్ తెలిపారు. తిరుగు ప్రయాణంలో భాగంగా శ్రీశైలం నుంచి జేబీఎస్‌కు 21వ తేదీ నుంచి 23 వరకు బస్సులు అందుబాటులో ఉండనున్నాయి.

## మొక్కలు నాటి శుభాకాంక్షలు తెలిపిన శ్రీనివాసగౌడ్

మహబూబ్‌నగర్,ఫిబ్రవరి17(ఆర్ఎన్ఎ): మంత్రి శ్రీనివాస్ గౌడ్ నేతృత్వంలో మహబూబ్‌నగర్‌లో సీఎం కేసీఆర్ పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరిగాయి. మహబూబ్‌నగర్ పట్టణంలోని పద్మావతి కాలనీలో స్థానికులతో కలిసి మొక్కలు నాటారు. అనంతరం ఏనుగొండలోని శాంతివనం ఆనాథ ఆశ్రమంలో

చిన్నారులతో కలిసి సీఎం జన్మదిన వేడుకలను నిర్వహించారు. కేక్ కట్ చేసిన అనంతరం చిన్నారులకు మంత్రి పండ్లు, స్కూల్ బ్యాగులు, తదితర వస్తువులను అందజేశారు.



మహబూబ్‌నగర్ పట్టణంలోని పద్మావతి కాలనీలో స్థానికులతో కలిసి మొక్కలు నాటిన మంత్రి శ్రీనివాస్ గౌడ్

# కాకతీయ కాలువలో బయటపడ్డ కారు

## కారులో ముగ్గురి మృతదేహాలు లభ్యం

**కుళ్లిపోయిన స్థితిలో మృతదేహాలు**

**పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి సోదరి కుటుంబంగా గుర్తింపు**

**గతనెల 27ననే కాలువలో కారు పడ్డట్లు గుర్తింపు**

**20రోజులుగా కనిపించకపోయినా నమోదు కాని ఫిర్యాదు**

**ఘటనపై సర్వత్రా అనుమానాలు... విచారణ చేపట్టిన పోలీసులు**



కరీంనగర్,ఫిబ్రవరి17(నేటినిజం ప్రతినిధి): పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి బంధువులకు చెందిన కాకతీయ కెనాల్‌లో మూడు మృతదేహాలు బయటపడడం కలకం రేపుతోంది. తిమ్మాపూర్ మండలం అలుగనూరు వద్ద కెనాల్ లో తేలియాడుతున్న కారును క్రేన్ సహాయంతో పోలీసులు బయటకు తీశారు. కారులో కుళ్లిపోయిన మూడు మృతదేహాలను గుర్తించారు పోలీసులు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. బ్యాంక్ కాలనీకి చెందిన సత్యనారాయణ రెడ్డి కారుగా గుర్తించారు. మృతుల్లో ఇద్దరు మహిళలు, ఒక పురుషుడిగా గుర్తించారు. మృతులు పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి బావ, చెల్లెలు, మేనకోడలిగా గుర్తించారు. జనవరి 27న హైదరాబాద్ వెళ్తున్నా మంటూ వెళ్లారు. అయితే అప్పటి నుంచి వారి ఆచూకి కనిపించలేదంటూ ఎవరూ ఫిర్యాదు చేయలేదని సిపి వెల్లడించారు. పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి చెల్లెలి కుటుంబం అదృశ్యంపై అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. సోమవారం ఉదయం ఎల్ఎండీ కాకతీయ కెనాల్‌లో ఓ కారును పోలీసులు వెలికితీశారు. అందులో మూడు మృత దేహాలు ఉన్నట్లు గుర్తించిన పోలీసులు వారు ఎమ్మెల్యే దాసరి సోదరి కుటుంబసభ్యులుగా నిర్ధారించారు. కారు 20 రోజుల క్రితమే కాల్వలో పడిపోయి ఉంటుందని పోలీసులు భావిస్తున్నారు. అయితే గత 20 రోజులుగా కుటుంబసభ్యులు కనిపించకపోయినా ఎమ్మెల్యే, పోలీసులు పట్టించుకోకపోవడంపై అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. కాగా ఈ ఘటనపై ఎమ్మెల్యే దాసరి మనోహర్ స్పందిస్తూ తమ కుటుంబంలో ఎలాంటి గొడవలు లేవని తెలిపారు. తమ సోదరి కుటుంబసభ్యులు తరచూ విహార యాత్రలకు వెళ్తుంటారని...ఇప్పుడు అలాగే వెళ్లారనుకున్నామని మనోహర్ వివరణ ఇచ్చారు. ఈ ఘటనపై సీపీ కమల్‌హాసన్ మాట్లాడుతూ కారు నెంబరు ఆధారంగా ఎమ్మెల్యే సోదరిగా గుర్తించామన్నారు. ప్రమాదానికి సంబంధించి ఎలాంటి వివరాలు రాలేదని తెలిపారు. మిస్సింగ్ కేసు నమోదైందో కాలేదో తెలియాల్సి ఉందని ఆయన చెప్పారు. విచారణ తర్వాత పూర్తి వివరాలు వెల్లడిస్తామని సీపీ కమల్‌హాసన్‌రెడ్డి తెలిపారు.

కాకతీయ కెనాల్‌లో నీటి ప్రవాహాన్ని నిలిపి వేయగా యాదాల పల్లి వద్ద కారు బయటకి తేలింది. దీంతో పోలీసులు కారును బయటికి తీశారు. అయితే కారు నెంబరు ఆధారంగా కారులో లభ్యమైన మృతదేహాలను ఎమ్మెల్యే దాసరి మనోహర్ సోదరి నారెడ్డి రాధ కుటుంబానివిగా గుర్తించినట్టు సీపీ కమల్‌హాసన్‌రెడ్డి తెలిపారు. కారులో రాధతో పాటు ఆమె భర్త సత్యనారాయణ, కూతురు వినయశ్రీ మృతదేహాలు లభ్యమయ్యాయి. సత్యనారాయణరెడ్డి కరీంనగర్‌లో ఫీడ్ వ్యాపారం చేస్తుండగా.. రాధ ప్రభుత్వ ఉపాధ్యాయురాలు.. వినయశ్రీ నిజామాబాద్‌లోని డెంటల్ కళాశాలలో బీడీఎస్ తృతీయ సంవత్సరం చదువుతోంది. 20 రోజుల క్రితం అదృశ్యమైన రాధిక కుటుంబ సభ్యులు పూర్తిగా కుళ్లిన శవాలుగా మారినట్లు పోలీసులు గుర్తించారు. కాగా నిన్న సాయంత్రం బైక్‌పై వెళుతున్న ఓ జంట ప్రమాదవశాత్తు కాలువలో పడటంతో అధికారులు నీటిని నిలిపి వేశారు. దీంతో కారు బయటికి కనిపించడంతో స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు కారు నుంచి ముగ్గురిని బయటకు తీశారు. అనంతరం కారు నంబర్ ఆధారంగా పెద్దపల్లి ఎమ్మెల్యే మనోహర్ రావు సోదరి రాధిక కుటుంబ సభ్యులుగా గుర్తించారు. అయితే జనవరి 27 న బయటకు వచ్చిన రాధిక కుటుంబం ఇప్పటి వరకు కనిపించకపోయినా ఎలాంటి ఫిర్యాదు అందకపోవడంపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

ఘటనా స్థలానికి ఎమ్మెల్యే మనోహర్, కలెక్టర్, సీపీ కమల్‌హాసన్‌రెడ్డి చేరుకున్నారు, అనంతరం ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడారు.. తమ కుటుంబానికి సోదరి మరణం తీరని దెబ్బవంటిదన్నారు. కుటుంబంలో ఎలాంటి గొడవలు లేవని.. సోదరి కుటుంబం తరచుగా విహార యాత్రలకు వెళ్తూ ఉంటారని పేర్కొన్నారు. అయితే గత 20 రోజులుగా వారితో సంబంధాలు లేవని అందుకే ఎలాంటి అనుమానం రాలేదని తెలిపారు. ఈ ఘటనపై ఎలాంటి వివరాలు రాలేదని, మిస్సింగ్ కేసు నమోదైందో తెలియాల్సి ఉందన్నారు. పూర్తి విచారణ తరువాత వివరాలు వెల్లడిస్తామని సీపీ కమలాహాసన్ అన్నారు.

## బహ్రెయిన్‌లో ఘనంగా కెసిఆర్ జన్మదిన వేడుకలు

ముఖ్యమంత్రి కేసీఆర్ 66వ జన్మదిన వేడుకలు బహ్రెయిన్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలు ఎన్నారై టీఆర్ఎస్ సెల్ బహ్రెయిన్ ప్రెసిడెంట్ రాధారపు సతీష్ కుమార్ ఆధ్వర్యంలో జరిగాయి. కేసీఆర్ బర్త్‌డే సందర్భంగా కేక్ కట్ చేసి.. అనంతరం మొక్కలు నాటారు. గల్ఫ్ దేశాల్లో కేసీఆర్ బర్త్‌డే వేడుకలు జరుపుకోవడం ఆనందంగా ఉందని ప్రెసిడెంట్ సతీష్ కుమార్, వైస్ ప్రెసిడెంట్ బొలిశెట్టి వెంకటేష్ తెలిపారు. తెలంగాణ రాష్ట్రాన్ని సీఎం కేసీఆర్ అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని.. రాష్ట్ర అభివృద్ధికి తమవంతు సహాయం అందిస్తామన్నారు. ఈ వేడుకల్లో జనరల్ సెక్రెటరీలు లింబాద్రి పుప్పల, రాజేందర్ మగ్గిడి, సెక్రెటరీలు చెన్నమనేని రాజేందర్, దేవన్న బాల్కొండ, ఉత్కం కిరణ్ కుమార్, ప్రమోద్ బొలిశెట్టి, కొత్తూరు సాయన్న, రాజు కుమార్ కుమ్మరి, మహమ్మద్ తదితరులు పాల్గొన్నారు.

### టాంజానియాలో మొక్కలు నాటిన అభిమానులు

సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలు తెలంగాణ రాష్ట్రంలో పాటు వివిధ ప్రాంతాల్లో ఘనంగా జరుగుతున్నాయి. టాంజానియాలో సీఎం కేసీఆర్ హరిత జన్మదిన వేడుకలను నిర్వహించారు. టీఆర్ఎస్ ఎన్ఆర్ఐ టాంజానియా అధ్యక్షుడు వంగ నర్సింహారెడ్డి ఆధ్వర్యంలో సీఎం పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరిగాయి. మొక్కలు నాటారు. అనాథ పిల్లలకు పండ్లు, నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. కేక్ కోసి మిఠాయిలు పంచారు. ఈ సందర్భంగా టీఆర్ఎస్ ఎన్ఆర్ఐ అధ్యక్షుడు వంగ నర్సింహారెడ్డి మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు సంతోషంగా జీవించాలని కోరారు. ప్రజల ఆకాంక్షల మేరకు పలు సంక్షేమ పథకాలను ప్రవేశపెడుతూ దేశంలోనే తెలంగాణ రాష్ట్రాన్ని ప్రగతిపథంలో పయనించేలా సీఎం కేసీఆర్ అహర్నిశలు కష్టపడి పనిచేస్తున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ప్రవీణ్‌చంద్ర, కొత్త సంతోష్ రెడ్డి, కుశలవ్ రెడ్డి, సిరిపురం శ్రీనివాస్, కల్లోగి సైదులు, భాస్కర్ యాదవ్, సత్తు ప్రణీత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కెయిన్స్ కప్ విజేత హంపి

హైదరాబాద్,ఫిబ్రవరి17(ఆర్ఎన్ఎ): ప్రపంచ రాపిడ్ చాంపియన్, భారతీయ గ్రాండ్‌మాస్టర్ కోనేరు హంపి.. అమెరికాలో జరిగిన కెయిన్స్ కప్ చెస్ టోర్నమెంట్‌ను గెలుచుకున్నది. 9 రౌండ్ల టోర్నీలో.. హంపి ఆరు పాయింట్లు సాధించి టైటిల్‌ను కైవసం చేసుకున్నది. మరో రౌండ్ మిగిలి ఉండగానే.. ఆమె విక్టరీ ఖాయమైంది. కెయిన్స్ కప్‌ను నిర్వహించడం ఇది రెండవసారి. ఇంటర్నేషన్ చెస్ సమాఖ్య ఆధ్వర్యంలో ఈ టోర్నీ జరిగింది. ప్రస్తుత వరల్డ్ చాంపియన్ జూ వెంజున్.. అయిదున్నర పాయింట్లతో రెండవ స్థానంలో నిలిచింది. రష్యాకు చెందిన అలెగ్జాండ్రా కోస్టానిక్ మూడవ స్థానంలో నిలిచింది. గత ఏడాది మహిళల రాపిడ్ చెస్ చాంపియన్‌షిప్‌ను గ్రాండ్‌మాస్టర్ కోనేరు హంపి గెలుచుకున్నది. ఆ టోర్నీలో చైనాకు చెందిన లీ యంగ్జీపై ఆమె విజయం సాధించింది. కెయిన్స్ కప్ విజేత హంపికి.. టోర్నీ నిర్వాహకులు 45వేల డాలర్ల ప్రైజ్‌మనీ ఇవ్వనున్నారు. ట్రోఫీని కూడా ఆమెకు బహూకరిస్తారు.

# సీఎం కేసీఆర్ తెలంగాణకు శ్రీరామరక్ష: మంత్రి జగదీష్ రెడ్డి



సూర్యాపేట, ఫిబ్రవరి 17: సీఎం కేసీఆర్ పుట్టినరోజును సూర్యాపేట నియోజకవర్గవాసులు వేడుకగా జరుపుకున్నారు. సీఎం మానసపుత్రిక హరితహారంలో భాగంగా మంత్రి జగదీష్‌రెడ్డితో కలిసి 6,600 మొక్కలు నాటారు.

టేకుమట్ల నుంచి సోలిపేట మూసి ప్రాజెక్ట్ వరకు 12 కిలోమీటర్ల మేర ఒకసారి 6,600 మొక్కలు నాటారు. టేకుమట్ల, సోలిపేట, రామారం, రత్నపురం, రామచంద్రాపురం, ఎండ్లపల్లి గ్రామాల ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ప్రజలందరి ఆశీస్సులతో సీఎం కేసీఆర్ ఆయురారోగ్యాలతో నూరేళ్లు వర్ధిల్లాలన్నారు. దేశానికి ఆదర్శంగా నిలిచిన తెలంగాణ రాష్ట్రం సీఎం కేసీఆర్ నాయకత్వంలో మరింత పురోగమించాలన్నారు. సూర్యాపేట జిల్లా ప్రజల చిరకాల స్వప్నం గోదావరి జలాలు జిల్లాను తాకాయన్నారు. రైతులు సంతోషంగా వ్యవసాయం చేసుకుంటున్నారన్నారు. సూర్యాపేట జిల్లా ప్రజలు జన్మజన్మలకు కేసీఆర్‌కు రుణపడి ఉంటారన్నారు. సీఎం కేసీఆర్ తెలంగాణకు శ్రీరామరక్ష అన్నారు. కేసీఆర్ దార్శనీయత, విజన్‌ను యావత్ దేశ ప్రజలు కోరుకుంటున్నారన్నారు.

# షహీన్‌బాగ్ నిరసనకారులతో సుప్రీం చర్చలు..

హైదరాబాద్, ఫిబ్రవరి 17: పౌరసత్వ సవరణ చట్టానికి వ్యతిరేకంగా ఢిల్లీలోని షహీన్‌బాగ్‌లో గత రెండు నెలల నుంచి ఆందోళనకారులు ధర్నా చేస్తున్న విషయం తెలిసిందే. ఆ నిరసన ప్రదర్శన వల్ల ఢిల్లీలో రాకపోకలు ఇబ్బందిగా మారాయి. ఆందోళనకారులు రోడ్డుపైన టెంట్లు వేసుకోవడం వల్ల ట్రాఫిక్ జామవుతున్నది. స్థానికంగా వ్యాపారాలు కూడా దెబ్బతింటున్నాయి. అయితే ఈ అంశంపై ఇవాళ సుప్రీంకోర్టు ఓ పిటిషన్‌పై వాదోపవాదాలు విన్నది. నిరసన అనేది ప్రాథమిక హక్కు అని, కానీ ఆందోళనకారులు తమ ప్రదర్శన స్థలాన్ని మరో చోటుకు మార్చే వీలు లేదా అని కోర్టు ప్రభుత్వాన్ని అడిగింది. నిరసనకారులను మరో చోటుకు పంపేందుకు ఇద్దరు సీనియర్ న్యాయవాదులను మధ్యవర్తిగా నియమిస్తున్నట్లు సుప్రీంకోర్టు చెప్పింది. అడ్వకేట్లు సంజయ్ హెగ్డే, సాధనా రామచంద్రన్‌లు.. ఆందోళనకారులతో చర్చలు నిర్వహించనున్నారు. నిరసనకారులను మరో ప్రదేశానికి తరలించేందుకు ఆ ఇద్దరూ వారిని ఒప్పించనున్నారు.

# సామాన్యులందరికీ సంక్షేమ ఫలాలు



హైదరాబాద్, ఫిబ్రవరి 17: దేశంలో 130 కోట్ల మంది ప్రజలకు కేంద్ర బడ్జెట్ ద్వారా సంక్షేమ ఫలాలు అందాలన్న లక్ష్యంతో ప్రధాని నరేంద్రమోదీ ఆధ్వర్యంలో కేంద్రం పనిచేస్తోందని ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ అన్నారు. ఆదివారం ఇక్కడ ఆమె వివిధ పారిశ్రామిక, వాణిజ్య సంఘాల సమావేశంలో మాట్లాడారు. ప్రధాని మోదీ ఆదేశాలతో దేశంలోని పలు నగరాల్లో పర్యటించి వివిధ వర్గాలతో సమావేశమై బడ్జెట్ అంశాలనువివరిస్తున్నట్లు చెప్పారు.

దేశంలో మొదటిసారిగా ఈ ప్రయోగం చేస్తున్నట్లు ఆమె చెప్పారు. చిన్న, పెద్ద పరిశ్రమల అభివృద్ధికి పలు చర్యలు తీసుకున్నట్లు చెప్పారు. ఆర్థిక నిపుణులు, ప్రొఫెసర్లు, వివిధ వృత్తి రంగాల నిపుణులతో చర్చించి వారి అభిప్రాయాలను సేకరిస్తున్నట్లు ఆమె చెప్పారు. జీఎస్టీ పన్నుల వసూళ్లలో రాష్ట్రప్రభుత్వాలు చొరవ తీసుకోవాలన్నారు. సమస్యలు ఉంటే వాటిని పరిష్కరించుకునేందుకు జీఎస్టీ కౌన్సిల్ ఉందన్నారు. వ్యవసాయ రంగంలో అమూల్ మోడల్‌ను అమలు చేయాలని కొంత మంది నిపుణులు ఆర్థికశాఖ మంత్రికి సూచించారు.

ఐదు శాతం హెల్త్ సెస్‌ను దిగుమతి చేసుకున్న వైద్య పరికరాలపై విధించడం పట్ల ఆరోగ్య రంగ నిపుణులు అసంతృప్తి వ్యక్తం చేశారు. దీనికి స్పందిస్తూ టూ టైర్, త్రీ టైర్ నగరాల్లో ఆరోగ్య రంగంలో వౌలిక సదుపాయాలను ఏర్పాటు చేయాలనే సంకల్పంతో తమ ప్రభుత్వం హెల్త్ సెస్‌ను విధించినట్లు చెప్పారు. ప్రత్యక్ష పన్నుల విధానాన్ని సరళీకృతం చేసినట్లు చెప్పారు. 70 నుంచి 75 మినహాయింపులను తొలగించినట్లు చెప్పారు. కస్టమ్స్ అండ్ సెంట్రల్ ట్యాక్స్, చీఫ్ కమిషనర్ వాస శేషగిరి రావు వందన సమర్పణ చేశారు.

# శుభకార్యాల్లో రిటర్న్ గిఫ్ట్‌గా మొక్కలు ఇద్దాం: మంత్రి హరీశ్



సిద్ధిపేట, ఫిబ్రవరి 17: రాబోయే రోజుల్లో జరిగే శుభకార్యాల్లో రిటర్న్ గిఫ్ట్‌గా మొక్కలు ఇద్దామని రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి హరీశ్ రావు అన్నారు. సిద్ధిపేట సుడా కార్యాలయం ముందు సుడా ఆధ్వర్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. వేడుకలకు ముఖ్యఅతిథిగా మంత్రి హరీశ్‌రావు విచ్చేశారు. ఈ సందర్భంగా శార్వరీ గ్రీన్ పార్కును మంత్రి ప్రారంభించారు. అనంతరం సుడా కార్యాలయ ఆవరణలో మొక్కలు నాటారు. మంత్రి హరీశ్ మాట్లాడుతూ... సీఎం కేసీఆర్ జన్మదినం సందర్భంగా సిద్ధిపేట జిల్లా వ్యాప్తంగా లక్షా 10 వేల మొక్కలు నాటుతున్నట్లు తెలిపారు. ప్రతి గ్రామంలో 200 మొక్కలు, ప్రతి మున్సిపాలిటీలో 5 వేల మొక్కలు, సిద్ధిపేట సుడా పరిధిలో 5,900 మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. మొక్కలు నాటడమే కాకుండా నాటిన ప్రతి మొక్కను కాపాడే బాధ్యత తీసుకోవాలని మంత్రి సూచించారు. తెలంగాణ రాష్ట్రాన్ని సీఎం కేసీఆర్ ఆకుపచ్చ తెలంగాణగా మార్చుతున్నారన్నారు. ప్రతి ఒక్కరం ఒక్కో మొక్క నాటి కేసీఆర్‌కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలుపుదామని పిలుపునిచ్చారు.

# వెనక్కి తగ్గేదే లేదు-మోదీ

వారణాసి, ఫిబ్రవరి 16: ఎంతగా ఒత్తిళ్లు వచ్చినా పౌరసత్వ సవరణ చట్టం, 370 రాజ్యాంగ అధికరణ రద్దు నిర్ణయాలపై వెనక్కి తగ్గేది లేదని ప్రధాని నరేంద్ర మోదీ విస్పష్టంగా ప్రకటించారు. జాతీయ ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని తీసుకున్న నిర్ణయాల విషయంలో ప్రభుత్వం చాలా గట్టిగా నిలబడుతుందని, అన్నివైపుల నుంచి ఎంత తీవ్రమైన ఒత్తిళ్లు వచ్చినా రాజీ పడదని తెలిపారు. ఈ రెండు నిర్ణయాల కోసం దేశప్రజలు దశాబ్దాలుగా ఎదురుచూశారని, వారి ఆకాంక్షలను ప్రతిబింబిస్తూనే తమ ప్రభుత్వం ముందుకెళ్లిందని తెలిపారు. ఆదివారం తన లోక్‌సభ నియోజకవర్గమైన వారణాసిలో పర్యటించి అనేక కార్యక్రమాల్లో పాల్గొన్న మోదీ అనంతరం ఓ బహిరంగ సభలో మాట్లాడారు. కాశ్మీర్‌కు సంబంధించి 370 అధికరణ రద్దు, అలాగే పౌరసత్వ సవరణ చట్టం వంటి నిర్ణయాలు దేశానికి ఎంతో అవసరమని అన్నారు. పౌరసత్వ చట్టంపై దేశవ్యాప్తంగా వారాల తరబడి తీవ్ర స్థాయిలో ఆందోళనలు జరుగుతున్న తరుణంలో ప్రధాని చేసిన వ్యాఖ్యలకు ప్రాధాన్యత చేకూరింది. తాము అధికారంలోకి వచ్చిన తర్వాత ఇప్పటివరకు తీసుకున్న పలు కీలక నిర్ణయాలను మోదీ ప్రస్తావించారు. ముఖ్యంగా అయోధ్య రామాలయ నిర్మాణానికి ఓ ట్రస్టును ఏర్పాటు చేశామని, అది నిర్దేశిత కర్తవ్యాన్ని త్వరితగతిన పూర్తి చేస్తుందని అన్నారు. 1,254 కోట్ల రూపాయల వ్యయమయ్యే 50 ప్రాజెక్టులకు ప్రధాని మోదీ ఇక్కడ శంకుస్థాపన చేశారు. వీడియో లింక్ ద్వారా ఐఆర్‌సీటీసీ మహాకాళ్ ఎక్స్‌ప్రెస్‌ను ప్రారంభించారు. వారణాసి, ఉజ్జయిని, ఓంకారేశ్వర్‌లోని జ్యోతిర్లింగాలను సంధానం చేస్తూ ఈ ప్రైవేటు రైలు నడుస్తుంది. అలాగే, పండిట్ దీన్‌దయాళ్ ఉపాధ్యాయ సంస్మరణ కేంద్రాన్ని జాతికి అంకితం చేశారు. అలాగే, 63 అడుగుల ఆయన విగ్రహాన్నీ ఆవిష్కరించారు. దీన్‌దయాళ్ స్ఫూర్తితోనే తాము ముందుకు సాగుతున్నామని, దళితులు, అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేస్తున్నామని మోదీ అన్నారు. గత కొనే?నళ్లలో దాదాపు 25వేల కోట్ల విలువైన అనేక అభివృద్ధి ప్రాజెక్టులను వారణాసిలో చేపట్టామని తెలిపారు. భారతదేశం 5 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ లక్ష్యాన్ని సాధించాలంటే పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేయాలని, దేశంలోని అన్ని వారసత్వ, మత ప్రాంతాలను అనుసంధానం చేయాలని తెలిపారు. వీటిని దర్శించుకునేందుకు, చూసేందుకు ఎంతగా మార్గాలు అందుబాటులోకి వస్తే అంతగానూ టూరిజం ద్వారా ఆదాయం పెరుగుతుందని తెలిపారు. పౌరులుగా మన ప్రవర్తన ఎలా ఉంటుందన్న దానిపైనే దేశ భవిష్యత్తు ఆధారపడుతుందని అన్నారు. దేశాన్ని నిర్మించేది ప్రభుత్వాలు కాదని, అక్కడ ఉండే ప్రజలు పాటించే విలువేనని మోదీ తెలిపారు. ఢిల్లీ నుంచి వారణాసికి చేరుకున్న వెంటనే జగద్గురు విశే?వరాధ్యాయ గురుకులం శత వార్షిక ముగింపు ఉత్సవాల్లో మోదీ పాల్గొన్నారు. అలాగే, 19 భాషల్లో అనువదించి శ్రీ సిద్ధాంత్ శిఖామణి గ్రంథాన్ని కూడా మోదీ ఆవిష్కరించారు.

భారతదేశం కొత్త దశాబ్దంలో అడుగుడుతున్న సమయంలోనే ఈ గురుకులం శత వార్షికోత్సవాలు జరగడం యాదృచ్ఛికమేనని అన్నారు. 21వ శతాబ్దంలో మరింతగా రాణించేందుకు ఈ దశాబ్దం ఎంతో కీలకమని అన్నారు. భారతదేశ సంస్కృతి, సంప్రదాయాలకు పట్టం కట్టిన మహనీయులు అనుసరించిన బాటలో ముందుకు సాగాలని, ఆవిధంగా నవభారత నిర్మాణానికి తోడ్పడాలని మోదీ పిలుపునిచ్చారు. స్వచ్ఛ భారత్ ఆశయాన్ని విజయవంతం చేయడంలో క్రియాశీలకంగా వ్యవహరిస్తున్న పౌరులను ఆయన అభినందించారు. అలాగే, భారతదేశంలో తయారైన వస్తువులనే వినియోగించాలని, జల్ జీవన్ మిషన్ విజయవంతం కావడానికీ సహకరించాలని మోదీ పిలుపునిచ్చారు. గంగానది ప్రక్షాళనలో స్పష్టమైన ఫలితాలు కనిపిస్తున్నాయని పేర్కొన్న ఆయన ప్రజల ప్రమేయం వల్లే ఇది సాధ్యమైందని అన్నారు. నమామి గంగా కార్యక్రమం కింద చేపట్టిన 7వేల కోట్ల రూపాయలతో చేపట్టిన ప్రాజెక్టులు పూర్తయ్యాయని, మరో 21వేల కోట్ల రూపాయల ప్రాజెక్టులు అమల్లో ఉన్నాయని తెలిపారు. 'కాశీ ఏక్ రూప్' అనే ఎగ్జిబిషన్‌ను కూడా దీన్‌దయాళ్ ఉపాధ్యాయ హస్తకళా కేంద్రంలో మోదీ ప్రారంభించారు. అక్కడ ఏర్పాటు చేసిన వస్తువులను ఆసక్తిగా పరిశీలించడంతోపాటు కళాకారులతో కూడా మాట్లాడారు. వార్షిక ముగింపు ఉత్సవాల్లో మాట్లాడుతున్న మోదీ..

## ఆ సమయంలో మన్మోహన్ రాజీనామాకు సిద్ధపడ్డారు

**యూపీఏ2 ప్రభుత్వ ఆదేశాన్ని రాహుల్ బహిరంగంగా చింపివేశారు**

**- మాంటెక్ సింగ్ అహ్లువాలియా**

న్యూఢిల్లీ,ఫిబ్రవరి17(ఆర్ఎన్ఎ): యూపీఏ-2 హయాంలో అప్పటి ప్రభుత్వం తెచ్చిన ఓ అత్యవసర ఆదేశాన్ని కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధీ బహిరంగంగానే చింపివేసిన విషయం అందరికీ గుర్తుండే ఉంటుంది. అయితే, ఆ సమయంలో ప్రధానిగా ఉన్న మన్మోహన్ సింగ్ 'రాజీనామా చేయాలా' అని తనని అడిగినట్లు అప్పటి ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు మాంటెక్ సింగ్ అహ్లువాలియా గుర్తుచేసుకున్నారు. యూపీఏ పాలన, నాటి అభివృద్ధి కార్యక్రమాల ఇతివృత్తంగా ఆయన రాసిన 'బ్యాక్ స్టేజ్: ది స్టోరీ బిహైండ్ ఇండియాస్ హై గ్రోత్ ఇయర్స్' పుస్తకంలో ఆయన నాటి విషయాలను గుర్తుచేసుకున్నారు. భారత్‌లో ఆ ఘటన జరుగుతున్న సమయంలో తాము అమెరికా పర్యటనలో ఉన్నామని అహ్లువాలియా గుర్తుచేసుకున్నారు. ఈ ఉదంతంపై మన్మోహన్‌ని తీవ్రంగా విమర్శిస్తూ తన సోదరుడు విశ్రాంత ఐఏఎస్ అధికారి సంజీవ్ ఓ వ్యాసం రాశారని తెలిపారు. దాన్ని ప్రచురించడం కంటే ముందే తనకు పంపాడని అహ్లువాలియా వెల్లడించారు. అయితే తాను ఆ వ్యాసాన్ని వెంటనే మన్మోహన్‌కి చూపించానన్నారు. దాన్ని చదివిన ఆయన 'నేనిప్పుడు రాజీనామా చేయడం మంచిదా?' అని తనని అడిగారని గుర్తుచేసుకున్నారు. అయితే బాగా ఆలోచించిన తాను రాజీనామా నిర్ణయం సరైంది కాదని సూచించానన్నారు. ఢిల్లీకి చేరుకున్న తర్వాత కూడా ఈ ఉదంతంపై పెద్దఎత్తున చర్చ జరిగిందన్నారు.

# మొక్కలు నాటిన డైరెక్టర్ హరీష్ శంకర్, ఎమ్మెల్యే క్రాంతి కిరణ్



హైదరాబాద్, ఫిబ్రవరి 17: సీఎం కేసీఆర్ పుట్టినరోజును పురస్కరించుకుని సినీ దర్శకుడు హరీష్ శంకర్, ఎమ్మెల్యే క్రాంతి కిరణ్ మొక్కలు నాటారు. సీఎం కేసీఆర్ పుట్టినరోజున తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా మొక్కలు నాటాలన్న టీఆర్ఎస్ పార్టీ శ్రేణుల పిలుపు మేరకు బంజారాహిల్స్‌లోని హరీష్ శంకర్ ఆఫీస్ ఆవరణలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా దర్శకుడు హరీష్ శంకర్ మాట్లాడుతూ... మన ప్రియతమ ముఖ్యమంత్రి కేసీఆర్‌కు జన్మదిన శుభాకాంక్షలు. హరితహారంలో పాల్గొనడం అదృష్టంగా భావిస్తున్నాను. పర్యావరణాన్ని కాపాడాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. బాల్యమిత్రుడు, ఎమ్మెల్యే క్రాంతికిరణ్‌తో ఈ కార్యక్రమంలో పాల్గొనడం సంతోషకరమన్నారు.

ఎమ్మెల్యే క్రాంతికిరణ్ మాట్లాడుతూ... సీఎం జన్మదినాన్ని పురస్కరించుకుని రాష్ట్రమంతా ఈ రోజు హరితహారంలో పాల్గొంటుందన్నారు. ఎంపీ సంతోష్ కుమార్ గ్రీన్ ఇండియా ఛాలెంజ్‌లో భాగంగా తాను విసిరిన గ్రీన్ ఛాలెంజ్‌ను స్వీకరించి మొక్కలు నాటిన నా మిత్రుడు, డైరెక్టర్ హరీష్ శంకర్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మన్నె కవితతో పాటు సీనియర్ జర్నలిస్టులు పి.వి.శ్రీనివాస్, వై.జె రాంబాబు తదితరులు పాల్గొన్నారు.



# సామరస్యమే భారతీయత

కోల్‌కతా, ఫిబ్రవరి 17: శాంతియుత సహజీవనం, భిన్నత్వంలో ఏకత్వం, బహుముఖీయ నైతిక వర్తనకు భారత్ పెట్టింది పేరు అని ఉప రాష్ట్రపతి ఎం. వెంకయ్య నాయుడు అన్నారు. ఈ రకమైన ఔన్నత్యభరిత సంస్కృతిని పెంపొందించుకోవాల్సిన అవసరం ఉందని లింగపరమైన లేదా ఇతరత్రా ప్రజల మధ్య ఏ రకమైన వివక్షకూ ఆస్కారం ఉండకూడదన్నారు. రోటరీ అంతర్జాతీయ సంస్థ ఆదివారం ఏర్పాటు చేసిన ఓ కార్యక్రమానికి ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఉప రాష్ట్రపతి ప్రసంగిస్తూ ఈ నీతిని పెంపొందించుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. లింగం ఆధారంగా వివక్ష చూపకూడదన్నారు. భారత దేశం పొరుగు దేశాలతో, ఇతర దేశాలతో సత్సంబంధాలు కొనసాగించాలన్న భావనతో ఉందని ఆయన తెలిపారు. పర్యావరణ పరిరక్షణ కోసమూ భారత దేశం కృషి చేస్తున్నదన్నారు. ఉగ్రవాదాన్ని ప్రోత్సహించే ఏ శక్తినైనా ఎదుర్కొవడానికి ప్రతిన బూనాలని ఆయన ప్రపంచ దేశాలకు సూచించారు. పొరుగు దేశాలతో సత్సంబంధాలు కొనసాగించాలన్నదే భారత్ యొక్క లక్ష్యమన్నారు. అందుకు అవసరమైన వాతావరణాన్ని కల్పించేలా అందరమూ కృషి చేద్దామని ఆయన సూచించారు. స్నేహితులను మార్చుకోవచ్చు, కానీ మీ పొరుగు దేశాన్ని మార్చుకోలేరు కదా! అని ఆయన పేరు ప్రస్తావించకుండా పొరుగు దేశాన్ని ఉద్దేశించి వ్యాఖ్యానించారు.

భారత్ ఎల్లప్పుడూ వసుదైవ కుటుంబాన్ని విశ్వసిస్తుందన్నారు. అంటే ప్రపంచమంతా ఒకే కుటుంబంగా భావిస్తుందని ఆయన వివరించారు. భారత్ స్థిరమైన అభివృద్ధి అజెండాతో పని చేస్తున్నదని ఆయన తెలిపారు. చట్టాలు చేసే వారు ఆ దిశగా ఆలోచన చేయాలని ఆయన సూచించారు. అనవసరమైన రాద్ధాంతాలతో సమయం వృధా చేసుకోరాదన్నారు. యువత తమ మాతృ భాషను మరిచిపోరాదని ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు సూచించారు.

Printed, Published and owned by VEENADAS,at Freedom Publications, SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500 020, Telangana. Published at SRT-74,Jawahar nagar, Ashok nagar, Hyderabad-500020. Telangana. 'Editor: B. Devadas, Ph.No.040- 2766 2477.
**RNI No.52865/93.** E-mail :netinijam93@gmail.com.